# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 30 మార్చి 2025 పేజీలు 14













# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## సర్వమతాలను సమానంగా గౌరవించేది కాంగ్రెస్ మాత్రమే : మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:సర్వమతాలను సమానంగా గౌరవించేది కాంగ్రెస్ మాత్రమే అని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం సాయం త్రం మౌలాలి ఓల్డ్ సఫిల్ గూడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన రాజు ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం పెద్దలు కమర్ భాయ్ నివాసం వద్ద నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై నారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఆయన పండ్లు తినిపించారు. ఈ సందర్భం గా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడు తూ.. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్ర మైందన్నారు. రంజాన్ మాసమంతా ముస్లింలు 14 గంటల పాటు ఏమి తినకుం డా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్ధనలతో 'అల్లా' స్మరణలతో గడుపుతారన్నారు. హిందు ముస్లింలు ఐక్యంగా ఉండి రంజాన్, ఉగాది తదితర పండుగలను ఘనంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. గంగా జమున తెహజీబ్.. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మోహన్ రాజ , కమర్ బాయ్ ను మైనంపల్లి హన్మంతరావు అభినందించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్, ఆర్ ఎస్ ఎస్ ముస్లిం మంచ్ సౌత్ ఇండియా అధ్యక్షులు సత్తార్ భాయ్, మౌలాలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, మైనారిటీ నాయకులు ఫరీద్ భాయ్, షకీల్, ఫరూక్, ఖుద్దూస్,క్రాంతి, దాస్, ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

డాక్టర్ పి.వి రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేర్‌రెడ్డి అన్నారు. శనివారం వెంగళరావు నగర్ కాలనీలో ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని డాక్టర్ రవిశేఖర్ రెడ్డి తన వంతు సహాయంగా పారిశుధ్య కార్మికులకు కానుకలు పంపిణీ చేసారు. కోవిడ్ సమయంలో అందరూ తమ ప్రాణాలను అరచేతిలో పట్టుకుని ఇళ్లకే పరిమితమైతే పారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రోడ్లను, కాలనీలను బస్తీలను శుభ్రపరిచి తమ విధులను క్రమం తప్పకుండా నిర్వహించారన్నారు. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. అందుకే ఉగాది పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. అందుకే ఉగాది పండుగ సందర్భముగా ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికులకు కానుకలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రాణి, వెంగళరావు నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ సన్నీ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్ గౌడ్, కుమారి, నాగరాజ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

## కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సూచించారు. ఉప్పల్ డివిజన్ శేషసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం, ఏ శ్రీనివాస్ రెడ్డి,పవన్ ఆధ్వర్యంలో ఉచిత వైకామ్ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పేదల నివసించే ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని ప్రైవేటు వైద్య సంస్థలను ఆమె కోరారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులను రజితపరమేశ్వర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఎం మోహన్ రెడ్డి, నరసయ్య , భీమ నాయక్ , వెంకటేశ్వర్ రెడ్డి , విప్లవ్ రెడ్డి,పశ్రాంత్,నరసింహారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , సందీప్,యాదవ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, హనుమంతరావు, హనుమంత్,రఘు, రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# వనస్థలిపురం భక్త సమాజం వారిచే ఉగాది పంచాంగం వివరణ కార్యక్రమం

- ప్రముఖులకు ఉగాది పురస్కారాలు ప్రదానం
- భక్తులు, కాలనీ వాసులకు ఉగాది పచ్చడి కిట్స్ పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ःవనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వనస్థలిపురం భక్త సమాజం వారు ఉగాదిని పురస్కరించుకొని దేవులపల్లి పవన్‌కుమార్ సిద్ధాంతిచే పంచాంగం వివరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, మంగపతిరావు, సత్యప్రసాద్, పెల్లూరి సత్యనారా యణ మూర్తి, ఎస్.అప్పారావు, చిట్టి బాలనాగేశ్వర్‌రావులు దేవులపల్లి పవన్‌కుమార్ సిద్ధాంతి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరిపించి తదుపరి పంచాంగ వివరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో రాగ మ్యూజిక్ అకాడమీ వారు పెనుమూడి పద్మజ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమం జరిగింది. ఆహుతులను అలరించిన భక్తి సంగీత కార్యక్రమం అనంతరం దేవులపల్లి పవన్ సిద్ధాంతికి, శ్రీ మతి పెనుమూడి పద్మజ లకు ఉగాది పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి వనస్థలిపురం భక్త సమాజం వారు ఉచితంగా ఉగాది కిట్స్ అందజేశారు.

# ముస్లింలకు రవీందర్ యాదవ్ తోఫా పంపిణీ

## శేరిలింగంపల్లిలోని స్థానికులకు నిత్యావసర సరుకులు అందజేత



చందానగర్,మేజర్ న్యూస్ : రంజాన్ పర్వదినాన్ని వురస్కరించుకొని ముస్లింలకు భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తోఫాను అందజేశారు. శేరిలింగంపల్లిలోని స్థానిక ముస్లింలకు నిత్యావసర సరుకులను అందించిన రవీందర్ యాదవ్.. వారికి రంజాన్ శుభాకాంక్షలను తెలిపారు. భారాస వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలువు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ తో ముద్రించిన బ్యాగ్ తో పాటుగా నిత్యావసర సరుకులను అందజేసినట్లుగా వెల్లడించారు. కేటీఆర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. మనకు తోచిన విధంగా సహాయం చేద్దామని కోరారు. బ్యాగ్ లపై ప్లాస్టిక్ ను నిషేదిద్దాం అని పిలువుతో పర్యావరణాన్ని కాపాడేందుక అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ ను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని వెల్లడించారు. భారాస పాలనలో ముస్లింలకు అండగా నిలిచారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్నారని చెప్పారు.కేసీఆర్ పాలనలో మైనార్టీలకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు.

# ఉగాది సందర్భంగా విద్యార్థులకు నూతన దుస్తుల వితరణ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉగాది పండుగ వురస్కరించుకుని శనివారం సాయంత్రం మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని ఆశ్రిత బోయ్స్ హోమ్ లో ఉంటున్న 50 మంది పిల్లలకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు మాట్లాడుతూ...ఈ సేవా కార్యక్రమానికి శిష్టా శివ సుబ్రహ్మణ్యం, కుప్పా వెంకటేశ్వరరావు, జమ్మల మడక అన్నపూర్ణ ఆర్థిక సహాయం అందచేశారని సహకరించిన దాతలకు కృ ఎతజ్ఞతలు చెప్పా రు. దాతలు అందచేసిన రూ 18,000 ఆర్థిక సహాయంతో నిరాశ్రయులైన పిల్లలకు ( 3 తరగతి నుండి కాలేజ్ చదువుతున్న విద్యా ర్థులకు) కొత్త బట్టలను పంపిణీ చేశామన్నా రు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్రీత బోయ్స్ హోమ్ ఇన్ ఛార్జ్ యాదయ్య, శేఖర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం లో సురభి వారధి ఫౌండేషన్ ప్రతినిధులు సునీత, జి.వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని పాత సఫిల్గూడ దర్గా, మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద తెలుగు దేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్స వ వేడుకను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీఎన్ టీయుసీ జాతీయ అధ్యక్షు డు.రామ్మోహన్ హాజరై, పార్టీ జెండాను ఎగు రవేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని నరసిం హగౌడ్, వెంకటరమణ, బాలరాజ్ యాదవ్, అంజిరెడ్డి, డా.కృాఎష్ణ, జీలా రాములు, రమణ య్య, పరమేశ్, మౌలాలి, అన్వేష్, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ : డాక్టర్ పొగాకు జైరాంచందర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలు దిశలా చాటిన గొప్ప వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొగాకు జైరాంచందర్ అన్నారు. తెలుగు జాతి ఉన్నం త కాలం తెలుగు ప్రజల హృాఎదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయే వ్యక్తి 'ఎన్టీఆర్' అన్నా రు. శనివారం గౌతంనగర్ డివిజన్ లో ఏర్పా టు చేసిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు ఆయన హజరైనారు.

ఈ సందర్భంగా డా.పొగాకు జైరాంచందర్, స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం ఆయన టీడీపీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని నినాదంతో ఆనాడు రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులకు వ్యతిరేకంగా 1982వ సంవత్సరం మార్చి 29న తెలుగు దేశం పార్టీని నందమూరి తారక రామారావు స్థాపించారని తెలిపారు. టీడీపీని స్థాపించిన కేవలం 9 నెలల్లోని అధికారం చేపట్టి, ఎన్నో వినూత్నమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుంద న్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం, పక్కా గృాఎహాలు, జనతా వస్త్రాలు, రైతులకు తక్కువ ధరకే కరెంటు, మహిళలకు ఆస్తిలో సగం హక్కు,పటేల్ పట్వారి వ్యవస్థని రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకు వచ్చారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు,మహిళలకు రాజకీయంగా ప్రవేశం కల్పించి చట్టసభలకు పంపించిన ఘనత తెలుగు దేశం పార్టీకే చెందుతుందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ పేద ప్రజల కోసం పని చేస్తుందని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో టీఎన్ టీ యుసీ జాతీయ అధ్యక్షులు రామ్మోహన్ రావు, చింతల నరేష్ ముదిరాజ్, బత్తిని నర్సింహా గౌడ్, ప్రణయ్ చంద్ర, సుదర్శన్ గౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

# శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్ శ్మశానవాటికలో మిగిలి ఉన్న అభివృద్ధి పనుల కోసం రూ.54,40,000 మంజూరైనట్లు స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. శనివారం ఆయన శ్మశాన వాటికను సందర్శించి కావాల్సిన వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆటోనగర్ శ్మశానవాటికలో గతంలో చేసిన అభివృద్ధిలో భాగంగా ప్రహరీని తొలగించి, పవర్ బోర్ మోటర్లను, ఇనుప సామగ్రిని తదితర సామగ్రిని చోరీ జరిగినట్లు గుర్తుకు చేశారు. జడ్జస్ కాలనీ ఫేస్-1, జడ్జస్ కాలనీ, శుభోదయ కాలనీ, విజయశ్రీ కాలనీ, చిత్రసీమ కాలనీ, హిమపురి కాలనీ, సహారా స్టేట్స్, చండీశ్వరి కాలనీ తదితర కాలనీల సంక్షేమ నాయకులు కలిసి ఆటోనగర్ శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ వేసి ఈ శ్మశాన వాటికకు వాచ్‌మెన్ ను పెట్టాలని వారికి సూచించారు. మన్సూరాబాద్ కాటికాపరులు దహన సంస్కారాలకు ఎలాపడితే అలా నగదు తీసుకోవద్దని, శ్మశాన వాటికలో కాష్టం మాత్రమే చేయాలని బొందలు అస్సలు పెట్టకూడదని లేదంటే చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డివిజన్లో ఎక్కడైతే వాటర్ స్టాగ్నెట్ పాయింట్లు ఉన్నాయో వాటిని నిర్మూలించడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించడం జరిగిందని, ఆయా పనులు కూడా త్వరలోనే మొదలవుతాయని కారపొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ నాయకులు అంజయ్య గౌడ్, చంద్రారెడ్డి, సయ్యద్ జానీ, దామోదర్ గౌడ్, రాఘవేందర్, రవిచంద్ర, దశరథ్, ప్రసాద్, అనిల్ కాటికాపరులు ఈశ్వర్, శ్రీకాంత్, చంద్రమోహన్, బీజేపీ నాయకులు మునగాల హరీశ్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్ విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం

- తెలంగాణ పీపుల్స్ వాయిస్ ఫర్ ఫెయిర్ డీలిమిటేషన్ అఖిలపక్ష సమావేశం డిమాండ్
- నియోజకవర్గాల పునర్ విభజనను మరో 25 ఏళ్ల పాటు నిలిపివేయాలి
- ఒక వేళ కేంద్రం ఇప్పుడే చేపడితే జనాభా ప్రాతిపదికన కాకుండా
- రాష్ట్రం యూనిట్ ప్రస్తుతం ఉన్న ఎంపి స్థానాలలో 2:1 నిష్పత్తి ప్రకారం నియోజకవర్గాలను పెంచాలి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ (లోక్ నియోజకవర్గాల పునర్ విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, నియోజకవర్గాల పునర్ విభజనను మరో 25 ఏళ్ల పాటు నిలిపివేయాలని ఒక వేళ కేంద్రం ఇప్పుడే చేపడితే జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్రం యూనిట్ ప్రస్తుతం ఉన్న ఎంపి స్థానాలలో 2:1 నిష్పత్తి ప్రకారం నియోజకవర్గాలను పెంచాలి అని తెలంగాణ పీపుల్స్ వాయిస్ ఫర్ ఫెయిర్ డీలిమిటేషన్ అఖిలపక్ష సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో చర్చించిన అనంతరమే నియోజకవర్గాల పునర్ విభజనపై తుది నిర్ణయం తీసుకోవాలని సమావేశం కోరింది. నియోజకవర్గాల పునర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని, జనాభా నియంత్రణను విజయవంతం చేసి దేశాభివృాఎద్ధికి తోడ్పడుతున్న రాష్ట్రాలకు రాజకీయంగా అన్యాయం చేయాలని చూస్తే సహించేదిలేదని అఖిలపక్ష సమావేశం హెచ్చరించింది. జనాభా ప్రాతిపదికన లోక్ నియోజకవర్గాలను విభజించి ఉత్తరాదిలో సీట్లను పెంచుకుని తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలనే బిజెపి కుట్రను బయటపెట్టి దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకునేందుకు దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పార్టీలు, మేధావులు, అన్నివర్గాల వారు ఐక్యంగా పోరాడాలని సమావేశం పిలువునిచ్చింది. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్ విభజనపై తెలంగాణ పీపుల్స్ వాయిస్ ఫర్ ఫెయిర్ డీలిమిటేషన్ అధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శినవారం హైదరాబాద్ ప్రెస్ జరిగింది. సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షత వహించారు. మాజీ ఎంఎల్ కె.యాదవ్ రెడ్డి ఎంపి నియోజకవర్గాల పునర్ విభజనపై వివరాలతో ఒక ముసాయిదా నివేదికను సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్ విభజనలో కేవంలం జనాభానే కాకుండా జిడిపి, మానవ వనరుల అభివృాఎద్ధి సూచిక, అక్షరాస్యత తదితర అంశాలలో దేశాభివృాఎద్ధికి రాష్ట్రాలు చేస్తున్న కృాఎషిని కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. దేశ జిడిపిలో 36 శాతం వాటా ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు 36 శాతం లోక్ సీట్లను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిపిసిసి ఉపాధ్యక్షులు ఎం.ఆర్.జి.వినోద్ రెడ్డి మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన లోక్ నియోజకవర్గాల పునర్ విభజన చేయడం ద్వారా దక్షిణాదికి సీట్లు తగ్గించి ఉత్తరాదికి సీట్లు పెంచుకోవడం ద్వారా బిజెపి తన రహస్య ఏజెండాను అమలు చేసుకునే కుట్ర దాగి ఉందన్నారు. జిడిపి, జిఎస్ ఐటి తదితర అన్ని రకాలుగా దేశాభివృాఎద్ధికి తమ వంతు కృాఎషి చేస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే బిజెపి చర్యలను తిప్పికొట్టాలన్నారు. ఇందు కోసం పోరాడుతున్న దక్షిణాది రాష్ట్రాల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు అన్ని రాజకీయ పార్టీలకు అండగా నిలవాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ బిజెపి తన రాజకీయ అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకు జనాభా ఆధారంగా దక్షిణాది రాష్ట్రాల లోక్ సీట్లను తగ్గించాలని అప్రజా స్వామికంగా, దుర్మార్గంగా ఆలోచన చేస్తుందని విమర్శించారు. జనాభా ప్రాతిపదికన లోక్ సీట్లను విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాల సీట్లు 27.4 శాతం నుంచి 19.1 శాతానికి తగ్గిపోతాయని, అదే సమ యంలో ఉత్తరాది రాష్ట్రాల సీట్లు 40 శాతం నుంచి 46 శాతానికి పెరుగుతాయని, తద్వారా దేశంపై పెత్తనం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు.

సమావేశంలో వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు ఎం.జగన్ (ఐప్సో), నారాయణ (బ్లాసమ్ విద్యా సంస్థల అధినేత), తిప్పర్తి యాదయ్య, ఉపేందర్, పార్వతి (తెలంగాణ విద్యావంతుల వేదిక), మల్లంగి విజయ్, జావెద్ షరీఫ్, డాక్టర్ లక్ష, మౌనిక, దర్శనం రమేష్, ధర్మేందర్ తివారి, ఖాన్, కోడంగల్ శ్రీనివాస్, అజీమ్, పవార్, షబాజ్, సత్యానారాయణ రెడ్డి(ఆప్), ఎం.వేణు (టిజెఎస్), సంఘ సేవకులు రాకేష్ తదితరులు ప్రసంగించారు.

## గీతం అధ్యాపకుడు ఆదిశేషయ్యకు లలితకళల్లో పీహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని కళలు, ప్రదర్శనా కళల విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఆదిశేషయ్య సాడే లలిత కళలలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్ డీ) పట్టా పొందారు. పంజాబ్,పగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్ పీయూ) దీనిని ప్రదానం చేసింది. జానపద మూలాంశాలు: ఆంధ్రప్రదేశ్‌లో తోలుబొమ్మలాట కళారూపాల అభివ్యక్తి అనే శీర్షికతో ఆయన చేసిన సంచలనాత్మక పరిశోధన, ఎల్ పీయూలోని లలిత కళల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విశ్వేశ్వరి తివారీ మార్గదర్శనంలో జరిగింది. తోలు బొమ్మల కళ గొప్ప వారసత్వం సాంస్కృాఎతిక ప్రాముఖ్యతను అన్వేషించడానికి ఆదిశేషయ్య తన పరిశోధనను అంకితం చేశారు. ఈ సాంప్రదాయ కళను నిర్వచించే సంక్లిష్టమైన జానపద మూలాంశాలు, స్పష్టమైన కథ చెప్పే సంప్రదాయాలు, ప్రతీకాత్మక కళాత్మకతను ఆయన అధ్యయనం పరిశీలించి, దాని చారిత్రక ఔచిత్యం, కళాత్మక పరిణామంపై తాజా దృాఎక్కోణాలను అందిస్తోంది. ఆదిశేషయ్య పీహెచ్.డీ. పట్టాను సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ సన్నీ జోస్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించి, లలిత కళల రంగానికి ఆదిశేషయ్య చేసిన సేవలను వారు ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సాయి అలేఖ్య ఉగాది పురస్కారాలు ప్రదానం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాయి అలేఖ్య సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగంది. ఉపద్రష్ణఅరుణ అశోక్ సాయి అలేఖ్య సంస్థ వ్యవస్థాపకుల ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. సముద్రాల వేణుగోపాలాచారి కేంద్రమాజీ మంత్రి, ఉప్పల శ్రీనివాస్‌గుప్త తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. గురు నరసింహమూర్తి, ప్రతిభాగౌడ్ నృత్యగురువు, ప్రియదర్శిని నృత్యగురువు, భార్గవి నృత్యగురువుఅను ఘనంగా సత్కరించారు. వీరి శిష్యబృందం సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించి అలరించారు. వీరికి సర్టిఫికేట్లు, మెమెంటోలను ప్రదానం చేసారు.

## బీజేఎంసీలో నీటి సరఫరా చేయకుండా విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్న అధికారులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 29): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఒకటవ వార్డు సాయి వాల్మీకి నగర్ అండ్ శివ సాయినగర్‌లో వాటర్ సరఫరా లేకున్నా క్యాన్ నెంబర్ ఇచ్చి బిల్లులు వసూలు చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. వాటర్ ట్యాంకుల బిజినెస్ గురించి కాలనీవాసులకు నీళ్లు వదలకుండా వాటర్ ట్యాంకర్ రా బిజినెస్ నడిపిస్తున్నారు. దయచేసి ఇప్పుడైనా సాయి వాల్మీకి నగర్ అండ్ శివసాయినగర్ కాలనీలకు వాటర్ వదలాలని బహుజన్ సమాజ్ పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు బుడత దశరథ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. క్యాన్ నెంబర్లు ఇచ్చి నీటి బిల్లులు వసూలు చేస్తున్నారని, ప్రజలకు మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.

IN THE COURT OF HON'BLE XIV ADDL.JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.No. 214 of 2025
BETWEEN:
P. Radhamma & others ...Plaintiffs
AND
1. Tahasildar, Abdullapurmet (M ) Ranga Reddy District
2. All concerned ...Defendants
To,
All Concerned ...Defendants
NOTICE
All the general public are here by informed that the above named plaintiffs filed the above suit to declare them as the Legal heirs of late Poreddy Ram Reddy S/o. Poreddy Penta Reddy . The said suit stands posted to 22.04.2025 at 10.30 A.M. for objections /Claims. If no objections are received on the said date before the Hon'ble Court, the matter will be disposed of in accordance with law.
// By Order of the Court //
M/s. P. SRIDHAR,
K. LAVANYA, ADVOCATES
11-13-43, Road No 1, Alakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలు వైద్య సేవలు పొందుతున్నారు. పేద ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుంది. చాలామంది నిరుపేదల ఆసుపత్రిలో పాలై ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. శనివారం చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 139 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 47 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, వుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్సుద్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శేఖర్ రావు, గౌస్, బస్వరాజు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషోర్ చారి, ప్రభాకర్ గుప్తా, మహమ్మద్, అజం, ఓంకార్ రెడ్డి, నదీమ్ రాయ్, బొంబాయి శ్రీను, ఈశ్వర్ గౌడ్, ప్రకాష్ లింగాయత్, తోకల నగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, విజయ్ హరీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ సఫిల్ గూడలో చలివేంద్రం ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రయాణికుల దాహార్తి నియంత్రణకు ఈ వేసవి కాలంలో పలు కూడలిలో విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. శనివారం సాయంత్రం మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ దర్గా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నేతలు బద్దం పరుశురాంరెడ్డి, రావుల అంజ య్య, మోనార్ భాగ్యానంద్ రావు, తోట నాగే ష్, దుంబాల సత్తయ్య, బీఆర్ఎస్ నాయకు లు అమీనుద్దీన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, జోగు శ్రీనివాస్, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక

## మందముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ , మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం పక్కన ఏక్ మినార్ మజీద్ లో ఇఫ్తార్ విందు లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు. అనంతరం మైనారిటీ సోదరులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు హబీబ్ జాఫర్ బీన్ హస్సన్ ,మఖ్దుం ,సాబీర్ అస్లాం ,మునీర్ ,టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ ,ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారవు అరుణ్ ,వల్లవు శ్రీకాంత్ యాదవ్ ,ఉపేందర్ రెడ్డి



,భాస్కర్ ,సతీష్ గౌడ్ ,మీటు గౌడ్ ,నాగరాజ్ ,సచిన్ ,చింటూ ,మీటు ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక కార్యక్రమాలు



దుండిగల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశాలు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ అధ్యక్షతన అలాగే కొంపల్లి మల్టీపర్పస్ హాల్ లో 131 డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృాఎష్ణ,132 డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ అధ్యక్షతన టి.ఎన్.ర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ, మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం సన్నాహక సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ కోలన్ హనుమంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. రాజ్యాంగ రచయిత అంబేద్కర్ పై, స్వాతంత్ర్య ఉద్యమం రథసారథి మహాత్మా గాంధీపై నీచంగా వ్యాఖ్యలు చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# అమావాస్య రోజు అన్నదానం ఎంతో శ్రేష్టమైనది : దాత పోలిశెట్టి శ్రీనివాస్ గుప్తా



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమావాస్య రోజు అన్నదానం ఎంతో శ్రేష్టమైనదని దాత పోలిశెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. మేడ్చల్ ఆర్యవైశ్య మహాసభ నూతన పంచాంగం సభ్యులు, మేడ్చల్ ఆర్యవైశ్య మహాసభ అదనపు కార్యదర్శి కె.చెన్నకేశవతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం క్రోధి నామ సంవత్సర ఫాల్గుణమాసం అమావాస్య రోజును పురస్కరించుకుని నిజాంపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, చెన్నకేశవ జయంత్ ఫర్నిచర్ షాప్ ముందు 11వ నెల ఈ అమావాస్య అన్నప్రసాదవితరణ ప్రారంభించారు. ఈ అమావాస్య అన్నప్రసాద వితరణ దాత పోలిశెట్టి శ్రీనివాస్ మనుమడి ప్రథమ జన్మదినం సందర్భంగా వారి కుటుంబసభ్యులు, కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో బస్తీ దావఖానా ఏర్పాటు చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి లో బస్తీ దావఖానా ఏర్పాటు చేయాలని శనివారం కార్పొరేటర్ శ్రవణ్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కన్నన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఓల్డ్ మల్కాజిగిరి లో బస్తీ దావఖానా పనులు అర్ధంతరంగా ఆగిపోయాయని, వెంటనే నిధులు మళ్ళీ మంజూరు చేసి పూర్తి చెయ్యాలని కోరారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు బస్తీ దావఖానాలలో డాక్టర్లు, మందులు అందు బాటులో ఉండట్లేదని తగు చర్యలు తీసుకో వాలని ఆయన సూచించారు. ఈ సందర్భం గా కన్నన్ మాట్లాడుతూ.. వెంటనే బస్తీ దావఖానాలను మంజూరు చేస్తామని హామీ నిచ్చారు. డాక్టర్లు, వైద్య సిబ్బందికి బయోమె ట్రిక్ అటెండెన్స్ పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొన్నారు.



# తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

### –టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీ మాత్రమే అని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి అన్నారు. శని వారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ కందికంటి ఆశోక్ గౌడ్ తో కలిసి మల్కాజిగిరి చౌరస్తాలో తెలుగు దేశం పార్టీ వ్యవ స్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి, కేక్ కట్ చేసి, పార్టీ జెండాను ఆయన, ఎగుర వేసి సంబరాలు చేసుకున్నా రు. అదే విధంగా సఫిల్ గూడ ట్యాంక్ బండ్, మౌలాలి గాంధీ నగర్ లలోని ఎన్టీఆర్ విగ్రహా లకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా నన్నూరి నర్సిరెడ్డి, కందికంటి ఆశోక్ గౌడ్ మాట్లాడుతూ..తెలు గు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు, తెలుగు వారి అభ్యున్నతికి, పేదల సంక్షేమా నికి నందమూరి తారక రామారావు 43 సంవత్సరాల క్రితమే తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రులుగా పని చేసిన ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు పరిపాలన విధానం ఆదర్శనీయమన్నారు. టీడీపీ ప్రవేశ పెట్టిన పథకాలనే తెలుగు రాష్ట్రాలలో గత పాల కు లు, ప్రస్తుత పాలకులు పేర్లు మార్చి కొనసాగి స్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృాఎషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం మాజీ కోఆర్డినేటర్లు ప్రస్తుత అడహాక్ కమిటీ సభ్యులు వగ్గు చంద్ర శేఖర్ రావు, కరణం గోపి, పిట్ల రామకృాఎష్ణ ముదిరాజ్, బిగుళ్ల శ్రీనివాస్, ఉప్పల్ ప్రకాష్, రమేష్, నాగమణి, లలిత చౌదరి, సుధాకర్, సుమన్, శ్రీనివాస్, భాస్కరాచారి, సుందర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉగాది పర్వదినం శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయు రా రోగ్యాలతో విలసిల్లాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆకాక్షించారు. షడచుల సమ్మేళనమయిన ఉగాది పచ్చడి మన సంస్కృాఎతీ, సంప్రదా యాలకు, ఆచార వ్యవహారాలకు ఆహారవు అలవాట్లకు అద్దం పడుతుంది అన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ, ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వం లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పనిచేస్తుందని, భవిషత్యులో పేద ప్రజలందరికి అభివృాఎద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

## సహకార శాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆబ్కారీ శాఖ అధికారులు : వేణు గోపాల్ గౌడ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : సహకారశాఖ నిబంధనలను తుంగలో తొక్కి నిర్వహించిన చింతల బస్తీ కల్లుగీత సహకార సొసైటీ ఎన్నిక రద్దు చేస్తూ సహకారశాఖ ట్రిబ్యునల్ తీర్పును వెల్లడించి మూడునెలలు గడిచినా ఇప్పటిదాకా అబ్కారీ శాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం లేదని చింతల్ బస్తీ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పి.వేణుగోపాల్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం బంజారాహిల్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. చింతల బస్తీ కల్లుగీత సహకార సొసైటీకి చెందిన నిజమైన సభ్యుల ఓట్లను గల్లంతు చేసి బోగస్ ఓట్లతో 2022 జూన్ 6న నిర్వహించిన ఎన్నిక చెల్లదంటూ తాను సహకారశాఖ ట్రిబ్యునల్ ను ఆశ్రయించానన్నారు. సొసైటీ ఓటర్ జాబితాలో జరిగిన అవకతవకలను తాను ట్రిబ్యునల్ దృాఎష్టికి తీసుకువెళ్లామన్నారు. సహకారశాఖ అడిటింగ్ రిపోర్ట్ లేకపోవడం, బ్యాంక్ అకౌంట్ లేకపోవడంతో పాటు చిన్నపిల్లలను, బయటి వ్యక్తులను ఓటర్లుగా చూపించి నిర్వహించిన ఎన్నిక చెల్లదంటూ తాను ఆధారాలను ట్రిబ్యునల్ కు సమర్పించడంతో మూడునెలల క్రితం చీఫ్ ప్రమోటర్ కే.సుగుణమ్మతో పాటు ఇతర పాలకమండలి ఎన్నికను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చిందని, 15రోజుల్లోగా షోకాజ్ నోటీస్ జారీ చేసి కమిటీని రద్దు చేయాల్సిన జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సహకారశాఖ అధికారులు ఉద్దేశపూర్వకంగా తాత్సారం చేస్తున్నారన్నారు. చింతల్ బస్తీ సొసైటీకి చెందిన చీఫ్ ప్రమోటర్ సుగుణమ్మతో పాటు పాలకమండలి మీద కల్తీ కల్లు విక్రయం చేశారని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదయిందని పేర్కొన్నారు. వందలాది మంది గీత కార్మికుల పొట్టకొట్టి బడాబుబులకు దోచి పెట్టేలా ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ట్రిబ్యునల్ తీర్పును అమలు పర్చకుండా తాత్సారం చేస్తున్న అధికారుల తీరుపై త్వరలో మరోసారి కోర్టు దిక్కరణ కేసు నమోదు చేయిస్తామన్నారు. నిజమైన కల్లుగీత కార్మికులకు న్యాయం చేసేదాకా ఊరుకునేది లేదని పేర్కొన్నారు.



## చత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లా గోందోడు ఎన్‌కౌంటర్ బూటకం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆపరేషన్ కగార్ పేరుతో కొన సాగుతున్న ప్రభుత్వ హత్యా కాండలో భాగంగా సుక్మా జిల్లా గొండోడు ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో 20 మంది హత్యగా వించబడటం దుర్మార్గ మని తెలంగాణ పౌర హక్కుల సంఘం నేతలు ఆవేదన చెందారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావులు మాట్లాడారు. 14 నెలలుగా కొనసాగుతున్న కగార్ మారనకాండలో ఎంతోమంది ఆదివాసీలు జంతువుల వలె వేటాడబడి హత్యగావించబడుతున్నారని తెలిపారు. వీటికి ప్రస్తుతం 20 మంది హత్యలు తోడయ్యాయని ఆవేదన చెందారు. దేశం మూలవాసీలైన ఆదివాసీలను ఎన్కౌంటర్ పేరుతో హత్యగావిస్తూ పోతే ప్రజాస్వామిక వాదులుగా మనమందరం మౌనంగా ఉండడం నేరమవుతుందని అన్నారు. ఇప్పటికైనా కగార్ ఎన్కౌంటర్ హత్యకాండను ఆపివేసి , 7 లక్షల పారా మిలటరీ బలగాలను వెనక్కి పంపించాలని డిమాండ్ చేశారు. అన్ని ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని కోరారు. ఎన్కౌంటర్లు అన్ని ప్రభుత్వ హత్యలేనని చెప్పారు. వీటిల్లో పాల్గొన్న పోలీసులందరిపై 302 హత్యా నేరం కింద కేసు నమోదు చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## సృజన పురస్కారాలు ప్రదానం..




ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃసృజన విద్యసాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు, ఎక్సలెన్సీ అవార్డులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది.గుమ్మడి గోపాల కృష్ణ (ఏపీ నాటక అకాడమీ)కి జీవన సాఫల్యపురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ప్రతిభాపురస్కారాలను అందుకున్నవారు–ఐఎఫ్ఎస్ పి.శ్రీలక్ష్మి, డా.అఖిల్‌దాడి(శ్రీకర హాస్పటల్స్),వెంకటక్రిష్ణ జర్నలిస్టు, ఏఏవీప్రసాద్ జర్నలిస్టు ,హరితశ్యాం(అపోలా హాస్పటల్స్),జీ.వల్లీశ్వర్(సీనియర్ జర్నలిస్టు)లకు ప్రతిభాపురస్కారాలను ప్రదానం చేసారు. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, డా.డి.విజయభాస్కర్‌లు అతిథులుగా హాజరయ్యారు. సృజన ఉగాది పురస్కారాల విజేతలు వీరే–వంశీరామరాజు, ఎంకే రాము, పీబీ క్రిష్ణభారతి,గుదిబండి వెంకటరెడ్డి, డా.ఆర్.ప్రసన్నారాణి, ఆర్వీ రమణ జర్నలిస్టు–ఉగాది పురస్కారాలను అందుకున్నారు.

## హిమాయత్ నగర్‌లో ఎస్సీ ,ఎస్టీ సివిల్ రైట్స్ డే




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లోని చంద్ర నగర్ కమ్యూనిటీ హాల్లో ఎస్సీ ,ఎస్టీ సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి సివిల్ రైట్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి ఎస్సై, డిప్యూటీ ఎమ్మార్వో రఘు ,యు డి సి అశోక్, పవన్, మల్లేష్, చంద్రశేఖర్, నవీన్, మహేష్ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## నియో గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉగాది సంబరాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్:ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో వేడుకలు వైభవంగా జరిగాయి. ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల, స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృాఎతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృాఎతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభినందన




ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్న్యూస్ :నృత్యగురువులు భార్గవి, ప్రతిభాగౌడ్. ప్రియదర్శిని,వారి శిష్య బృందా లను ఉప్పల శ్రీనివాస్ గుప (తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్) అభినం దించారు. సాయిఅలేఖ్య నిర్వాహకులు అరుణ ఉపద్రష్ట రవీంద్రభారతిలో ఉగాది వేడుకలు కార్యక్రమం నిర్వహించారు.బాలలు చేసిన నృత్యాంశాలను ఉప్పల శ్రీనివాస్ గుప్త అభినందించారు.

## అన్నదానం చేస్తున్నవారికి సంపన్నులు బాసటగా నిలవాలి

### పాతూరి సుధాకర్ రెడ్డి



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఏడు గుడుల దగ్గరలోని శ్రీ దత్త శ్రీ పాద వల్లభ ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ప్రతి అమాస రోజు నిర్వహించే అన్న దాన కార్యక్రమం శనివారం యధావిధిగా జరిగింది. కార్యక్రమంలొ పాతూరి సుధాకర్ రెడ్డి రాష్ట్ర బీజేపీ నాయకులు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నగరంలో గత ఐదు సంవత్సరాలుగా, ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ పాద వల్లభ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించడం జరిగింది. మేడ్చల్ నగరంలోని పేదవారికి ప్రతి నెలలో ఒక రోజు కడుపునిండా అన్నం పెట్టడం వారి సేవ నిరతికి నిదర్శనమన్నారు. సమాజంలో అంతో ఇంతో ఆర్థిక శక్తి ఉన్నవాళ్లు పేద వారికి ఏదో రకంగా చేయూత ఆసరాగా ఉండాలని, సేవ చేసే వారికి ఆర్థిక సాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామని పాతురు సుధాకర్ రెడ్డి కోరారు.

# శ్రీరామనవమి శోభాయాత్రకు సహకరించాలి

## శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే శ్రీ. సీతారాముల శోభయాత్ర నిర్వహణకు అనుమతితో పాటు అవసరమైన ఏర్పాట్లు చెయ్యాలని కోరుతూ అంబర్ పేట శ్రీరామనవమి ఉత్సవ సమితి కన్వీనర్ డా. ఎన్. గౌతమ్ రావు ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ఉప పోలీస్ కమీషనర్ గారిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ .. శ్రీరామనవమి ఉత్సవ సమితి అంబర్పేట్ ఆధ్వర్యంలో శ్రీ రామ మందిర వునర్నిర్మాణం కోసం సాగిన దీర్ఘకాలిక పోరాటాన్ని స్మరించుకోవడానికి, శ్రీరామనవమి రోజున అంటే ఆదివారం, 6 ఏప్రిల్, 2025 న శ్రీ సీతారాముల శోభాయాత్ర ను నిర్వహించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ శోభాయాత్ర సాయంత్రం 4 గంటలకు అంబర్ పేటలోని మున్సిపల్ గ్రౌండ్ నుండి ప్రారంభమై, మహంకాళి దేవాలయం, 6 నంబర్ చౌరస్తా, తిలక్ నగర్ చౌరస్తా, ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా, బర్కత్పుర చమాన్, కాచిగూడ టూరిస్ట్ హోటల్, వీర్ సావర్కర్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వద్ద ముగుస్తుందని వారు తెలిపారు. ఈ యాత్రలో భక్తులు, వాలంటీర్లు పాల్గొంటారు. ఈ యాత్రలో 3 వీలర్లు, 4 వీలర్లు, ఏనుగులపై విగ్రహాలు, సంగీత పరికరాలు మరియు పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్తో పాటు యాత్రికులను మార్గదర్శనం చేయడానికి వాహనాలు ఉంటాయి. భక్తులను స్వాగతించి, వారికి ఆహారం మరియు నీటిని అందించేందుకు యాత్ర మార్గం 6 నుండి 10 స్వాగత మండపాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం. సుమారు 1200 మంది పాల్గొనే అవకాశం ఉంది.అందువల్ల, ఈ శ్రీ సీతా రాముల శోభాయాత్ర నిర్వహణకు అనుమతి ఇవ్వాలని, ఈ పవిత్ర కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు కావాల్సిన పోలీసు భద్రత కల్పించవలసిందిగా మనవి చేశారు. ఈ కార్యక్రమ వివరణ, షెడ్యూల్ మరియు మార్గం ఉన్న ప్రచార పత్రంను మీ గౌరవ పరిశీలన కోసం ఇక్కడ జతపరుస్తున్నాము. మీ కార్యాలయానికి అవసరమైన మరింత సమాచారం కూడా మేము సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, నేతలు అజయ్, కృష్ణ గౌడ్, రమేష్ యాదవ్, బుచ్చి రెడ్డి, జగన్, రవీందర్, మైలారం రాజు, కన్నా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర... పద్మా చౌదరి

- కెపిహెచ్బిలో ఘనంగా టిడిపి 49వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు
- పెద్ద ఎత్తున హాజరైన టిడిపి శ్రేణులు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : టీడీపీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది అని.. ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారని తెలంగాణ రాష్ట్ర నాయకురాలు, అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేపిహెచ్బి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో జేఎన్టియు సర్కిల్లోని ఎన్ టి ఆర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర నాయకురాలు, అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి హాజరై పూలమాలవేసి నివాళులర్పించి, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నాయకులు, అభిమానుల సమక్షంలో జేఎన్టియు సర్కిల్ నుండి టెంపుల్ బస్టాప్ మీదుగా వసంత నగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి పలు తెదేపా దిమ్మెల వద్ద జెండా ఆవిష్కరించి, రమ్యా గ్రౌండ్ వద్ద కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పద్మ చౌదరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు.. ఆ తరువాత అని ప్రతి ఒక్కరూ గుర్తించే పరిస్థితి ఉందని అన్నారు. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని పద్మా చౌదరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివ సత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, జాస్తి రమాదేవి, చిరుమామిళ్ళ ఉమ, సుబ్బారావు, కొల్లూరి శ్రీనివాస్, తెలుగు యువత నాయకులు కాకర్ల గోపికృష్ణ, అట్లూరి ప్రవీణ్, సాంబశివరావు, కిరణ్, ఆదిలక్ష్మి, రేఖ, రామకృష్ణ, కిషోర్ కేతినేని, మదన్మోహన్, కిలారు బాబు, సిరివరపు మధు, అజయ్, పవన్ మూర్తి, రాజేష్ పొట్లూరి, శివ చదలవాడ, మణికంఠ వర్మ, జీవన్, శివ చౌదరి, అశోక్, విక్రమ్, పవన్, యశ్వంత్, మణి, సాయి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా బీసీ లెక్కలు తేల్చాలి. రాజ్యసభ సభ్యులు ఆర్కేను కోరిన దూసరి వేంకటేష్ గౌడ్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ప్రముఖ సంఘ సేవకులు, సీనియర్ పాత్రికేయులు, దూసరి వెంకటేష్ గౌడ్ శనివారం రాజ్యసభ సభ్యులు. ఆర్. కృష్ణయ్య ను కలిశారు. ఈ సందర్భంగా బీసీ కుల గణన దేశ వ్యాప్తంగా జరిగేలా, అందులో కులాల వారీగా లెక్కలు తీయాలని, కేంద్రం పై ఒత్తిడి తీసుకు రావాలని కోరారు. గత 15సంవత్సరాలనుండి ఎస్సి, ఎస్టీ, బీసీ రుణాలు నిరుద్యోగులకు అందడం లేదని, ఈ వర్గాలకు కేటాయించిన లక్షల కోట్ల నిధులు ఏమయ్యాయో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేత పత్రం విడుదల చేయాలని వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. న్యాయ సమ్మతమైన డిమాండ్ లను ప్రభుత్వాల దృష్టి కి తీసుకొస్తానని కృష్ణయ్య హామీ నిచ్చారు.

## ఆర్టీసీ హమాలీ పోర్టర్స్ కూలి రేట్లు పెంచాలి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :2023 సంవత్సరంలో పది రూపాయలు ఉన్నటువంటి బస్తా రేటును ఐదు రూపాయలకు తగ్గించటం తీవ్ర అన్యాయమనిపెరుగుతున్నటువంటి ధరలకు అనుగుణంగా 15 రూపాయల పెంచాలని మాజీ రాజ్యసభ సభ్యులు సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో ఉన్న ఏఎన్ఎల్ ప్రైవేట్ సంస్థ లాంటి సంస్థల్లో కూడా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలీరేట్లను పెంచే వారిని ప్రస్తుతం కార్పొరేషన్ ద్వారా నడుస్తున్న కార్గో లో కార్మికుల శ్రమ దోపిడి జరుగుతున్నదని వారు విమర్శించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, యూనియన్ ఉపాధ్యక్షులు జి దాసు, వి పోచయ్య, కే కొండయ్య ఇ దశరథ్, కే చంద్రమౌళి, జి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## పండుగలు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

### –కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :పండుగలు ప్రజల్లో సోదరభావాన్ని నింపుతాయని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ భారత సుజాత నాయక్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందులో భాగంగా డివిజన్ పరిధిలోని నందనవనం కాలనీలోని మహమ్మదీయ మజీద్ వద్ద ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు కార్పొరేటర్ హాజరై ముస్లిం సోదరులకు పండ్లను తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు పండుగలను కలిసి మెలిసి జరువుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సయ్యద్ పాషా ,మజీద్ ఇమామ్ సయ్యద్ జాకీర్, ఫరూక్ , అక్తర్, అజర్, రజవలి, ఇమ్రాన్ ,జావిద్, తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని విజయవంతం చేయండి




ఆళ్ల రామ కృష్ణ జాతీయ బీసీ మేధావుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు. మేకపోతుల నరేందర్ గౌడ్.రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం.

హైదరాబాద్ / మేజర్ న్యూస్: వచ్చే నెల 2న, ఢిల్లీ, జంతర్ మంతర్ వద్ద జరుగనున్న, బీ.సీల మహా ధర్నా కార్యక్రమం సందర్భంగా ప్రచార పత్రాలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శనివారం ఆవిష్కరించారు. బీసీ ల హక్కులు, రిజర్వేషన్ ల పెంపు పై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూవుతోందన్నారు. అధ్యక్షులు,మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మాట్లాడుతూ అగ్రకుల రిజర్వేషన్ లు, వారు అడగకుండానే, వారి జనాబాకు అధికంగా పెంచిన కేంద్రం రాజ్యాంగాన్ని దిక్కరించినా, న్యాయ వ్యవస్థలు నోరుమూసుకుని కూర్చున్నాయని పెదవి విరిచారు. కార్యక్రమం లో,ఎర్ర శ్రీహరి గౌడ్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, శివ కుమార్, అధికార ప్రతినిధి,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, కాడబోయిన మల్లేశ్ యాదవ్ కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం, గిరగాని భిక్షపతి గౌడ్ పేదల రిజర్వేషన్ పోరాట సమితి, కలల్ నర్సింలు గౌడ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం, శ్రీనివాలు అరె తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డును రక్షించుకుందాం- సవరణ బిల్లును వ్యతిరేకిద్దాం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినావురం డివిజన్ భూపేష్ గుప్తా నగర్ మదీనా మజీద్ దగ్గర ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశానుసారం శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 లో కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ ల వక్ఫ్ బోర్డ్ ను సమూలంగా నిర్వీర్యం చేసేందుకే సవరణ బిల్లు ప్రవేశపెట్టినట్లు ముస్లిం వర్గాలు ఆరోపిస్తున్నాయి. అలాగే మా మనోభావాలు దెబ్బ తినే విధంగా ఆ బిల్లులో పొందుపరిచారన్నారు. పండుగ పూట నమాజులు చేసే దర్గాలను, స్మశాన వాటికలను కబ్జా చేయడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అట్టి బిల్లును కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ప్రాణాలు సైతం అర్పించడానికి వెనకాడమని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఏర్పడటానికి మా ఓటు కావాలి కానీ మాకు స్వేచ్ఛను కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆరోపించారు .జైలు కెల్లటానికైనా సిద్ధమే కానీ బిల్లు ను ఎటువంటి పరిస్థితులను ఎదుర్కోనైనా తిప్పి కొడతామన్నారు.

# సేవ్ వాటర్ -సేవ్ లైఫ్

- ఇంకుడు గుంతలు నిర్మిద్దాం - వర్షపు నీటిని ఒడిసి పడదాం
- జలమండలి సేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రపంచ నీటి దినం సందర్భంగా వారం రోజులపాటు నీటి దినోత్సవాలు జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హస్తినాపురం ఆర్ కె ఆర్ ఎంక్లేవ్ లో జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ మరియు జలమండలి మేనేజర్ సత్యనారాయణ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ పాల్గొన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కాలనీవాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేరంగుల కృష్ణ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సిటిజన్స్, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇంకుడు గుంతను పునరుద్ధరింప జేసి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇసుకను పోయడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ ర్యాలీని ప్రారంభించగా సేవ్ వాటర్ సేవ్ లైఫ్ ఇంకుడు గుంతలు నిర్మిద్దాం వర్షపు నీటిని ఒడిసి పడుదాం నీటి వృథా అరికడదాం అని నినాదిస్తూ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం జరిగిన సమావేశంలో కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు . నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి అన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలనీ తెలిపారు. మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతుల గురించి కావలసిన సాంకేతిక సలహాలు సూచనల కోసం తమ సిబ్బందిని లేదా జలమండలి సౌజన్యంతో పనిచేస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం జల సంరక్షణ సహజ వనరుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఆర్కేఆర్ ఎంక్లేవ్ ప్రెసిడెంట్ ఎస్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ జలమండలి ఆధ్వర్యంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అన్నారు వారు గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి జన సంరక్షణ పర్యావరణ పరిరక్షణ అంశాలపై నిరంతరం కృషి చేస్తుండడం అభినందనీయం అన్నారు. తమ కాలనీలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి టిఓ నర్సింగ్ రావు, అఖిల్, కాలనీవాసులు పి జంగారెడ్డి సెక్రటరీ, కొండల్ ట్రెజరర్, కిరణ్ కుమార్, లింగారెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ రాజు, టెక్కీ రైడ్ వ్యవస్థాపకులు రాఘవేందర్, రామచంద్ర వర్ధన్, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కోలన్ లీడర్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శనివారం నిజాంపేట్ హనుమాన్ టెంపుల్, ప్రగతినగర్ ఎలిఫెంట్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జండా ఆవిష్కరణ, ఎన్టీఆర్ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహాలకు కోలన్ లీడర్ నరసింహ రెడ్డి పూల దండలు వేసి ఘన నివాళులు అర్పించి, పాదచారులకు మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీపి మాజీ ప్రధాన కార్యదర్శి పరిమి శ్రీనాథ్, టిడిపి సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్, కావూరి వినయ్, శశి, వారణాసి రాము, చలసాని కృష్ణ, ప్రసాద్, రమణ, వెంకట కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనం నడిపితే శిక్ష తప్పదు

## ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సైదులు



అమీర్ పేట,మేజర్ న్యూస్: మద్యం తాగి వాహనం నడిపితే శిక్ష తప్పదని ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సైదులు వాహనదారులను హెచ్చరించారు. ముఖ్యంగా వాటర్ ట్యాంకర్లను నడిపే డ్రైవర్లు మద్యం తాగి తమకు దొరికితే డ్రైవరుతోపాటు యజమానిపై కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.రోజువారీ తనిఖీల్లో భాగంగా వాటర్ ట్యాంకర్ డ్రైవర్లకు శ్వాస విశ్లేషణ పరీక్షలను శనివారం కూడా నిర్వహించామన్నారు.తమ పరీక్షల్లో మూసాపేటకు చెందిన శ్రీవాణి వాటర్ సప్లై ట్యాంకర్ డ్రైవర్ మద్యం తాగి పట్టుబడినట్లు వెల్లడించారు.వెంటనే వాహనం స్వాధీనం చేసుకొని డ్రైవరుపై కేసు నమోదు చేసుకున్నామని తెలిపారు.తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాటర్ ట్యాంకర్ల యజమానులతోపాటు డ్రైవర్లు నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి ఏడాది వాటర్ ట్యాంకర్ డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్న విషయాన్ని గుర్తు చేశారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

## పసుపు జెండాను ఆవిష్కరించిన టిడిపి నాయకులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 131 డివిజన్ పద్మానగర్ రింగ్ రోడ్ లో టీడీపీ జెండాను స్థానిక నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నాయకులు అరిబండి శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద ,బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ టీడీపీ అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం టిడిపి పాటు పడిందన్నారు. నాడు మహనీయుడు ఎన్టీఆర్ తెలుగు ప్రజల ప్రగతి కోసం పాటు పడ్డారని గుర్తుచేశారు. 43 వసంతాలు పూర్తి చేసుకోడం గొప్ప పరిణామం అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పచ్చవ జగదీష్ , పాలడుగు పూర్ణచౌదరి , పండు చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు వీరబాబు అజయ్ చౌదరి,వెంకటేష్ గౌడ్, అప్పారావు, రాజేందప్రస్రాద్,సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి చేసిన పనులు నాలుగు కాలాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని సాయి గార్డెన్స్ కాలనీలో 14 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన రోడ్డు పనులను శనివారం కార్పోరేటర్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగకుండా రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని, వీలైనంత ద్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ దామోదర్‌రావు, అధికారులు దేవి, రాజ్‌కుమార్, కాలనీ అధ్యక్షులు డాక్టర్ గన్నా, మహిళా నాయకురాలు భ్రమరాంబ, కాలనీ సభ్యులు ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

## -కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ హనుమాన్ దేవస్థానంలో నిర్వహించే ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తామని సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు.ఉగాది, శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి నేపథ్యంలో దేవస్థాన ఈఓ సత్యనారాయణ సమక్షంలో ఏర్పాట్ల విషయమై సమావేశాన్ని శనివారం నిర్వహించారు.కార్పొరేటర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది ఉన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పండుగల నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి తరలి వస్తారన్నారు.వారికి తగిన ఏర్పాట్లను చేయడంతో పాటు ఎటువంటి అనుకోని ఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలను చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు.అందుకు ప్రభుత్వ శాఖలు, దేవాలయ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాల్సి ఉంటుందని సూచించారు. పరస్పర సహకారంతోనే ఉత్సవాలు విజయవంతం అవుతాయని,భక్తులు దేవతలను ఆరాధించి ఆనందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవస్థానం ప్రధానార్చకులు పరాశరం రవీందచ్రార్యులు,బిఆర్ఎస్ సనత్ నగర్ ఇంచార్జి కొలను బాల్ రెడ్డి, ఆర్ రవికుమార్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు మహర్దశ

**● పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ● మియపూర్ పెద్దకుడి చెరువు,హాఫీస్ పేట్‌లోని కైదమ్మ కుంట చెరువులను పరిశీలన**





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను సుందరీకరిస్తు న్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం నియోజకవర్గంలోని మియపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు,హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువులను సుందరీకరణలో భాగంగా కంపెనీ వారి ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు వునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, వునరుద్ధరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పెద్దకుడి చెరువు,కైదమ్మ కుంట చెరువులలో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగింది. ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ వురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను వునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృాఎద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ గౌడ్ ,ప్రవీణ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నూతన యూనిఫామ్ అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభం రోజున ప్రతి విద్యార్థి స్కూల్ యూనిఫామ్స్‌ను ధరించి పాఠశాలలకు రావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరే ట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బల్దియా అదనపు కమీషనర్ చంద్రకాంత్‌తోకల్సి ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 772 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,03,912 మంది విద్యార్థిని,విద్యార్థులకు రెండు జతల చొప్పున స్కూల యూనిఫారంలు నిర్దేశించిన సమయం నాటికి అందించాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. ముందుగా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అధికారులు నాణ్యమైన క్లాత్‌ను ఏప్రిల్,3వ తేదినుంచి 5వ తేదివరకు విద్యాశాఖ కు అందించాలని ఆయన సూచించారు. జిల్లాలోని మండలాల వారిగా స్వయం సహాయక సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టేందుకు సంఘాలకు అప్పగిం చాలన్నారు. ఏ ఒక్క విద్యార్థికికూడ దుస్తులు అందలేదని ఫిర్యాదు రావద్దని, విద్యార్థుల దుస్తుల సంఖ్య వివరాలు అందరివద్ద ఉండాలన్నారు. ఈ సమావేశ ంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, వివిధ శాఖల సంక్షేమ అధికారులు,డిప్యూటీ ఈ.ఓ.లు, డి.పి.ఓ.లు,బల్దియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కలిసికట్టుగా పాటుపడాలి

**ఎమ్మెల్యే వివేకానంద**



కొంపల్లి మేజర్ న్యూస్ : నూతన కమిటీ అభ్యున్నతికి, అభివృాఎద్ధికి సభ్యులు కలిసికట్టుగా పాటు పడాలని, ఎల్లవేళల తమకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. శనివారం 125 గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ కు చెందిన జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నూతన అధ్యక్షులు ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ కుమారి పండిటి, జాయింట్ సెక్రటరీ రాములు, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు అశోక్ ఎర్రోళ్ల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు



**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మీరు అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి కావాలని జీవితంలో ఎదురైన కష్టాలను ఎదురుకొని ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఉగాది పచ్చడిలో లాగే తీపి, వులువు, చేదు, వగరులాగా జీవి తం సమ్మిళి తమైందని... కష్టాలు వచ్చాయని కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే మార్గం ఖచ్చి తంగా ఉండే ఉం టుందని.. దానిని అన్వేషించి ముందుకు సాగాలని అందరూ కూడా ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు...



# వనస్థలిలో వైభవంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుక

● ఎన్టీయార్ విగ్రహానికి నివాళ్లు అర్పించిన తెలుగు తమ్ముళ్లు ● త్వరలోనే టి. టిడిపికి పూర్వ వైభవం ● రాబోయే ప్రభుత్వంలో టిడిపి కీలక పాత్ర ● తెలంగాణలో టిడిపికి ఆదరణ చెక్కు చెదరలేదు ● టి. టిడిపి అడ్ హాక్ కమిటి సభ్యులు వై. వెంకట్‌గాంధీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తెలంగాణ తెలుగుదేశం పార్టీ అడ్ హాక్ కమిటి సభ్యులు వై. వెంకట్‌గాంధీ అధ్యక్షతన వనస్థలిపురం డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ వెలగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం పనామా చౌరస్తాలో ఉన్న ఎన్టీయార్ విగ్రహానికి తెలుగు తమ్ముళ్లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి కార్యకర్తలు, స్థానికులకు మితాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అడ్ హాక్ కమిటి సభ్యులు వెంకట్‌గాంధీ మాట్లాడుతూ ఆనాడు అణగారినవర్గాల అభ్యున్నతి కోసం, బడుగుల సంక్షేమం కోసం నందమూరి తారకరామారావు నాయకత్వంలో ఏర్పాటు చేసిన తెలుగు దేశం పార్టీ నేటి వరకు ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. పార్టీకి నాయకులు దూరమైనా కూడా తెలంగాణ ప్రజల్లో ఆదరణ చెక్కు చెదరలేదన్నారు. తెలంగాణ ప్రజల ఆదరాభిమానాలతో రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందని, పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. రాబోయే ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని ఇది ఖాయమని వెంకట్ గాంధీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు సురేష్ నాయుడు, ప్రసాద్ బాబాయ్, సురేష్, కృష్ణవేణిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, మరాటి బిక్షపతి, మల్లేష్ యాదవ్, ఫణి, ప్రవీణ్, మహేష్, కిరణ్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలను ఆదరిద్దాం - చేనేత కళను, కార్మికులను కాపాడుకుందాం

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ఎక్స్ పో లో ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వసాత్రలు - ఆభరణాలు

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరు ధరించాలని తద్వారా కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ఎక్స్ పో చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పేరు గాంచిన కార్మికులు తాము స్వయంగా తయారు చేసిన నాణ్యమైన చేనేత వస్త్రాలు, జ్యువెల్లరీ వస్తువులను ఎక్స్ పోలో వినియోగదారులకు అందుబాటులో ఉంచామని, వినియోగదారుల నుంచి విశేష స్పందన లభిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌ను కాలనీల వాసుల కోరిక మేరకు మరో రెండు రోజులు పొడిగిస్తున్నట్లు వారు తెలిపారు. మణికొండ షిరిడి సాయినగర్ రోడ్ నె ంబర్ - 2లోని సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌లో వస్త్ర ప్రియుల అభిరుచులకు అనుగుణంగా మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బెనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు వినియోగదారులకు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఇంటా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకుందాం

● వర్షపు నీటిని ఒడిసి పడుదాం ● సీడ్ స్వచ్ఛంద సంస్థ జల దినోత్సవ కార్యక్రమంలో జాలా సత్యనారాయణ

● నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : నాగబ్రహ్మాచారి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలమండలి వారి సౌజన్యంతో ప్రపంచ జలదినోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నీటి పొదుపు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పోరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ హాజరై రాక్‌హిల్స్, రాక్‌టౌన్, భవానీ కాలనీల వాసులకు ప్రపంచ నీటి దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతు నీటిని వృధా చేయకుండా చూడాలని, పొదుపు అనేది ప్రతి ఒక్కరు విధిగా పాటించాల్సిన అవసరం అన్నారు. నీటి పొదుపును పాటించడం ద్వారా వేసవిలో నీటి ఎద్దడిని నివారించుకోవచ్చున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇంకుడుగుంతల ప్రత్యేకాధికారి జాలా సత్యనారాయణ మాట్లాడుతూ ఎండిపోయిన బోర్లకు నీటి సంరక్షణ చర్యలలో భాగంగా ఇంజక్షన్ వెల్స్ వల్ల వర్షకాలంలో పడిన వర్షపు నీరు ఎండిన బోరు లోకి చేరి భూగర్భ జలమట్టము పెరుగుతుందని, అపుడు వేసవి కాలంలో నీటి కరువు రాదని చెపుతు రాక్‌టౌన్, రాక్‌హిల్స్‌తో పాటు ఇతర కాలనీ వాసులు ఎండిన బోర్లకు చుట్టు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి హాజరైన హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ కాలనీ పౌరుల బాధ్యతతోనే కాలనీ నీటి సంరక్షణ ఆదారపడి ఉంటుందని ప్రతి పౌరుడికి బాధ్యత పెరిగినపుడే నీటి వృధా అరికట్టబడుతుందని తెలిపారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ సి.ఈ.ఓ నాగబ్రహ్మాచారి మాట్లాడుతూ గ్రీన్ హౌజ్ గసెస్ వల్ల మంచు పర్వతాలు కరిగి మానవాళికి నష్టం వాటిల్లడముతో పాటు నీటి కరువు సంభవిస్తుందని, వర్షం నీటిని భూగర్భ జలాలుగా మార్చడానికి, భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాలంటే నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా కలిగే ప్రయోజనాల పైన అవగాహన కల్పించడమే తమ సంస్థ ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమంలో సీడ్ స్వచ్ఛంద సంస్థ సి.ఈ.ఓ నాగబ్రహ్మాచారి, మేనేజర్ రాజు, శ్రీనివాస్‌నగర్ కాలనీ ప్రసిడెంట్ థామస్, సెక్రటరీ జనార్ధన్‌రెడ్డి, రాక్ హిల్స్ కాలనీ సెక్రటరీ సాయిలు, రాక్ టౌన్ కాలనీ ప్రసిడెంట్ వినోద్, జైపాల్‌రెడ్డి, జలమండలి సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహబూబీయా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈ.వెంకట నర్సింహారెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు,ఆయా పరీక్ష కేంద్రాల్లో ఏలా నడుస్తున్నాయో తెలుసుకునేందుకుగాను స్వయంగా రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈ.వెంకట నర్సింహారెడ్డి ప్రత్యేకంగా ప్రభుత్వ పరీక్షల సంచాలకుడు కృష్ణారావు,హైదరాబాద్ జిల్లా విద్యా శాఖాధికారిణి ఆర్. రోహిణిలతోకల్సి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రంలో విద్యార్థులకోసం చేసిన ఏర్పాట్లువసతి సౌకర్యాలనుకూడ పూర్తిగా పరిశీలించారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పాఠశాల యాజమాన్యంవారు కల్పించిన ఏర్పాట్లపట్ల డైరెక్టర్ ఈ.వెంకట నర్సింహారెడ్డి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## టీకా బండి వాహనాలను ప్రారంభించిన డి.ఎం.అండ్ హెచ్.ఒ. డా. వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో ఇమ్యూనైజేషన్ సెషన్‌లను నిర్వహించడానికి అధిక ప్రమాదం ఉన్న చేరుకోడానికి కష్టతరమైన ప్రాంతంలో వాహనాలను ఉపయోగించేందుకు కమీషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఏ.ఎన్.ఎం.లకు నాలుగు టీకా బండి వాహనాలను కేటాయించడం జరిగిందని డి.ఎం.అండ్ హెచ్.ఓ.డా.వెంకటి తెలిపారు.ఈ మేరకు ఆయన శనివారం టీకా బండ్లకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ టీకా బండ్లను ఖైరతాబాద్ యుపిహెచ్‌సి,మెట్టుగూడ యుపిహెచ్‌సి,శ్రీరామ్‌నగర్ యుపిహెచ్‌సి,సనత్‌నగర్ యుపిహెచ్‌సిలకు చెందిన ఏ.ఎన్.ఎం.లకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీధర్,జె.రాములు,వైద్యులు,పారా మెడికల్ సిబ్బంది, మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్‌లో తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి మల్కాజ్గిరి పార్లమెంటు కమిటీ సభ్యులు సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆయన స్థానికంగా జెండావిష్కరణ చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు మరాటి బిక్షపతి, మన్సురాబాద్ డివిజన అధ్యక్షులు దుర్గం మల్లేశ్ యాదవ్, సీనియర్ నాయకులు బాదుకుల శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కాటిపాక ప్రవీణ్, జనిగే మహేందర్, కరన్ చౌదరి, కుమార్ యాదవ్, సుధాకర్ గౌడ్, రమేశ్ గౌడ్, శివ నాయక్, రాజు నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌలాలిలో...'జై బాబు... జై భీమ్... జైసంవిధన్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మైనం పల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శుక్రవా రం రాత్ర మౌలాలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక క్లాసిక్ ఫంక్షనల్ లో జై బాబు... జై భీమ్... జైసంవిధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నేత లక్ష్మీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరై నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, సీనియ ర్ నాయకులు, బి కే శీను, రాజేందర్, హమిద్ భాయ్, గడ్డం సత్తన్న, నర్సింగ్ రావు, మంద భాస్కర్, వెంకటేష్, షకీల్, భాగ్య రాణి, షేక్ జాన్ బీ, సునీత, పద్మ, కాసి ంబి, చరణ్, రైము ద్దీన్, అజయ్, ఫైజల్, నాగార్జున నాయుడు, భీమ్రాజ్ కుమార్, హరీష్, నాని, భాను, శ్యామ్, సతీష్, మిల్లర్ శీను తదితరులు పాల్గొన్నారు

# జలమండలిని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ బృందం

## జలమండలి జరుగుతున్న పనుల గురించి వివరించిన ఎండి అశోక్ రెడ్డి



హైదరాబాద్ మెజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన 2023 బ్యాచ్ కి చెందిన ఏడుగురితో కూడిన ట్రైనీ ఐఏఎస్ బృాఎందం జలమండలిని సందర్శించింది. ఒకరోజు ఒరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా బుధవారం ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయానికి విచ్చేసి జలమండలి కార్యకలాపాల గురించి వారు తెలుసుకున్నారు. ఎండీ అశోక్ రెడ్డి .. బోర్డు పనితీరు, నగరానికి నీటి సరఫరా, ఎస్టీపీలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు.. భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు. కోటి 30 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ మహా నగరానికి భారీ పైపు లైన్ల ద్వారా మంచి నీరు సరఫరా చేస్తున్న పద్ధతిని తెలిపారు. దీంతో పాటు నీటి శుద్ధి, వివిధ దశలలో నీటి శుద్ధీకరణ జరిగే ప్రక్రియ, క్లోరినేషన్, తుది దశగా హైదరాబాద్ కు భారీ మోటర్లతో పంపింగ్ వంటి అంశాల గురించి వివరించారు. నగర ప్రజలకు సుదూర ప్రాంతాల నుంచి సరఫరా చేసే విలువైన నీటిని వృాఎథా చేయకుండా జలమండలి ఎప్పటికప్పుడు చేపట్టే అవగాహన కార్యక్రమాల్ని వివరించారు. వాన నీటి సంరక్షణ పద్ధతులను వివరించే థీమ్ పార్కును జలమండలి నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ థీమ్ పార్కులో భవిష్యత్తు తరాలకు వాన నీటిని ఎలా ఒడిసి పట్టాలో తెలిపే వివిధ పద్ధతుల్ని ఉన్నట్లు వివరించారు. వీటితో పాటు రాబోయే 25 ఏళ్లలో చేపట్టే భవిష్యత్తు కార్యాచరణ గురించి కూడా తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్.. సమ్మర్ ఆక్షన్ ప్లాన్ లతో వేసవిలో హైదరాబాద్ నగరంలో తాగునీటి ట్యాంకర్ బుకింగ్ సరళి.. డెలివరీ వివరాలతో పాటు గత ఏడాదికంటే 60 శాతం పెరిగినా 98 శాతం ట్యాంకర్లను 24 గంటల్లో డెలివరీ చేస్తున్నట్లు వివరించారు. అలాగే జలమండలి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ– హైదరాబాద్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం గురించి వివరించారు.. జలమండలి పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సిబ్బంది, అధికారులు సీవరేజ్ పైపులైన్లు, మ్యాన్ హోళ్లలో పూడికతీత పనులు రోజూ చేపడుతున్నారని అన్నారు. ఒకవైపు రోజూ వారీగా వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుకుంటూనే.. మరోవైపు స్పెషల్ డ్రైవ్ కు సంబంధించిన పనులు చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రోగ్రామ్ లో ఇప్పటిదాకా 24,001 ప్రాంతాల్లో పనులు నిర్వహించారని, అందులో 3,156 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైపు లైన్, 248.1 లక్షల మ్యాన్ హోళ్లలో డీ–సిల్టింగ్ పనులు పూర్తి చేశారని వివరించారు. అలాగే ఈ కార్యక్రమం చేపడంవల్ల ఎంసీసీ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు తగ్గినట్టు ఈడీ చెప్పారు. ఈఎన్సీ అండ్ డైరెక్టర్ ఆపరేషన్–2 వీఎల్ ప్రవీణ్ కుమార్.. జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ, ఐటీతో పాటు.. ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృాఎష్ణా, గోదావరి, హడ్కో రిజర్వాయర్లు, ఓఆర్ఆర్ ఫేజ్– 1, 2 ప్రాజెక్టులు, వంద శాతం మురుగుశుద్ధి కోసం చేసే ఎస్టీపీల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్స్–1 డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సిజిఎం (పి అండ్ ఏ) మహ్మద్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





మాదాపూర్,మేజర్ న్యూస్ : టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు నల్లమల.రాకేష్ చౌదరి,కర్రీ నానిల ఆధ్వర్యంలో జెపి నగర్ లో,సిద్ధిక్ నగర్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ వేడుకలకు చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా. వెంకటేష్ గౌడ్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సామా. భూపాల్ రెడ్డి హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తిచేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ సినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్నా నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీని స్థాపించారని అన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందన్నారు.ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని చెప్పారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాల ఏర్పాటు, ట్యాంకు బండ్పై విగ్రహాలు, హుస్సేన్సాగర్లో అతిపెద్ద బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీహరి యాదవ్ ,విజయ్ కృాఎష్ణ, కోటేశ్వరరావు ,పోలిన సుబ్బారావు, అట్లూరి చిట్టిబాబు, ఆనంద్, ఈశ్వర్ గౌతమ్, శ్రవణ్ నల్లమల రమేష్ తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉగాది కొత్త ఆశలతో, సమృద్ధి, సానుకూలతలతో నిండిన శుభ ప్రారంభాన్ని సూచిస్తుంది

## ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించిన బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్



హైదరాబాద్, మేజర్న్యూస్: హైదరాబాద్ ప్రముఖ ఐటీ ఈ–సెక్యూరిటీ సంస్థ బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ తమ కార్పొరేట్ కార్యాలయంలో తెలుగువారి నూతన సంవత్సరోత్సవం ఉగాదిని ఉత్సాహంగా జరుపుకుంది. 200మందికి పైగా ఉద్యోగులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని తెలుగుజాతి సంస్కృతిని కాపాడేలా సంబరాలను నిర్వహించారు. ఆఫీస్ను మామిడి ఆకులు, పువ్వులతో అందంగా అలంకరించారు. ఉద్యోగులు ఉగాది పచ్చడి, ప్రత్యేక వంటకాలను ఆస్వాదిస్తూ ఉగాది ప్రత్యేకతను గుర్తు చేసుకున్నారు. జీవితం పలు రుచులతో కూడినదని తెలియజేస్తూ ఈ విందు ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా, సంస్థ మేనేజ్మెంట్ ఉద్యోగులు స్టేక్హోల్డర్స్కు ఉగాది హాంపర్లను అందజేసి, సామూహికత కృతజ్ఞత భావాన్ని పెంపొందించడంలో ముందుండింది.ఈ సందర్భంగా బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ పాపోలు మాట్లాడుతూ ఉగాది కొత్త ఆశలతో, సమృద్ధి, సానుకూలత లతో నిండిన శుభ ప్రారంభాన్ని సూచిస్తుంది. మా బృహస్పతి టెక్నాలజీస్లో మేము మా సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవిస్తూ, బలమైన కార్పొరేట్ మూల్యాలను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నాము. ఉగాది వంటి పండుగలను జరుపుకోవడం మా టీమ్ స్పిరిట్ను మరింత బలపరచి, ఐక్యత, సమగ్రత విలువలను పెంపొందించడానికి తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం బృహస్పతి టెక్నాలజీస్ సంస్థ తన కార్పొరేట్ రంగంలో సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకు, ఉద్యోగులకు సమగ్రమైన, సమానత్వం కలిగిన వాతావరణాన్ని కల్పించేందుకు చేసిన కృషిని ప్రతిబింబించింది.

# శేరిలింగంపల్లి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలియజేశారు. మన ముంగిళ్ళకు వచ్చిన ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృాఎతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. ఉగాది పండుగ ఈసారి విశ్వావసు అనే గంధర్వుడి పేరిట వచ్చిందని, ఈ ఉగాది పండుగకు తెలుగు ప్రజలందరికీ హృాఎదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు నిదర్శనంగా భావిస్తాం. గత ప్రభుత్వ పాలన కష్టాలమయం కాగా, ఇప్పుడు ప్రజలకు సుఖాలను అందించే మంచి పాలన ఏపీలో ప్రజల ముంగిటనకు వచ్చింది. చైత్రమాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు లోగిళ్లను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ వివరించారు.

# హౌసింగ్ సమస్యలు పరిష్కరించాలి

## పద్మారావు గౌడ్ ఆదేశం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: నియోజకవర్గం పరిధిలో హౌసింగ్ స్కీం కు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కరించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ స్కీం లపై శనివారం సీతాఫలమండిలోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఓ సమీక్షా సమావేశం జరిగింది. లాలాపేట లోని చంద్రబాబు నగర్లో గతంలో నిర్మించిన ఇళ్ళు శిథిల స్థితికి చేరిన పరిస్థితిపై పద్మారావు గౌడ్ అధికారుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. అపాయకరంగా ఉన్న ప్రాంగణాల్లో ప్రజలు నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ బస్తీలో వివాదాలు పరిష్కరించాలని, శాస్త్రి నగర్, లబ్ది బస్తీల్లో శిథిల స్థితి చేరిన భవనాల పునర్నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. సికిం్రదాబాద్ హౌసింగ్ సెల్ ఏ.ఈ. క్రాంతి, అధికారులు మల్లికార్జున్, కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసురి సునీత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన తప్పనిసరి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పౌర హక్కుల అవగాహన సదస్సు గన్ ఫౌండ్రీ డివిజన్లోని నౌబాత్ పహాడ్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్ ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ బీష్వ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంప్రకాష్ భ్మీ ,నాంపల్లి ఎం ఆర్ ఓ ప్రేమ్ కుమార్ , ఎస్ ఐ లక్ష్మణ్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి పౌరుడికి పౌర హక్కుల పై అవగాహన ఉండాలి అన్నారు. రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి హక్కులు కల్పించడం జరిగిందని చెప్పారు. పాలకులు పౌరహక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. హక్కులకు భంగం కలిగినప్పుడు కోర్టులను ఆశ్రయించి రక్షణ పొందవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి యుసిడి డిపార్ట్మెంట్ సమ్మయ్య , విజిలెన్స్ డిపార్ట్మెంట్ రాంపస్రాద్ , ఎస్సీ మరియు ఎస్టి షెడ్యూల్ కాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్ , రాధ కృాఎష్ణ, లో ప్రసాద్ ,రాజేష్, కిషోర్, రంజిత్, యాదగిరి, శ్రవణ్, ఒమేష్, చంద్రశేఖర్, శ్రీకాంత్, యాదగిరి, సుదర్శ,నిర్మల్, వినోద్, సుజిత్, సోను సింగ్ పరశురాం,హరి, క్రాంతి, కార్యకర్తలు, నౌబత్ పహాడ్ బస్తీ కమిటీ సభ్యులు మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# దేశాభివృద్ధికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎంతో అవసరం




కొండాపూర్,మేజర్ న్యూస్ : వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ బాల్దా అశోక్ సమక్షంలో పట్టాభిరాం ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్, వీడియో కాలనీ, జె.పి నగర్ , దోవా కాలనీల సంక్షేమ సంఘ అధ్యక్షులు , సభ్యులతో నిర్వహించిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం బీజేపీ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, 1984 లోనే కోరిందని మెజారిటీ లేకపోవడం వలన కాలేదని, జమిలి ఎన్నికల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎన్నికల ఖర్చు తగ్గింపు,ప్రభుత్వ పాలసీల అమలుకు అంతరాయం ఉండదని, ఎన్నో పెట్టుబడులను తెచ్చుకోవచ్చని అన్నారు. స్వీడన్,దక్షిణాఫ్రికా,అమెరికా మిగతా దేశాలలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్థారని గుర్తు చేసారు, 2024 లోక్సభ ఎన్నికల అంచనా వ్యయం : ఛ1.35 లక్ష కోట్లని, జమిలి ఎన్నికల వల్ల ఛ4.5 లక్ష కోట్లు మిగులుతాయి, (ాలో 1.5%) శాతం అని పేర్కొన్నారు.ప్రపంచపటంలో మన దేశాన్ని అత్యంత క్రియాశీలక, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటమే మోదీ ధ్యేయమని ,ఇప్పటికే దేశం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని , ఇక ముందు కూడా ఏంచేసినా దేశాభివృాఎద్ధి కోసమేనన్నారు,ప్రతి కాలనీ,బస్తీ లలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్ , మియాపూర్ డివిజన్




అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు మనోహర్ , మాణిక్ రావు, వెంకటస్వామి రెడ్డి, గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, , ప్రభాకర్ రావు, విజయేందర్, పాపయ్య, మహేష్,వివిధ కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు బాబు, వేంకటేశ్వర రావు, అజయ్ కుమార్, పుల్లారావు, సంజయ్ కుమార్,అంకమ్మ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# వీరన్నగుట్టలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్ వీరన్నగుట్ట శిర్డీసాయినగర్ కాలనీలో శనివారం స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని బస్తీ దవాఖాన నుంచి కొత్త వెంచర్ లైన్ వెంట ఇండ్ల వారు డ్రైనేజీ సమస్య ఉన్నదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కాలనీలో రూ.31.60 లక్షలు శాంక్షన్ చేయించినట్లు గుర్తుకు చేశారు. వెంచర్ యజమానులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అతి త్వరలో బస్తీ దవాఖాన ప్రజలకు డ్రైనేజ్ సమస్య తీరనున్నది, మార్చి 2026 వరకు మన కాలనీలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ మాజీ ప్రెసిడెంట్ కేకేఎల్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆపరేషన్ జరుగగా, విషయం తెలుసుకునన ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ విటల్ రెడ్డి, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, టంగుటూరి నాగరాజు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎన్జీఓస్‌కాలనీలో మిఠాయిలు, మజ్జిగ పంపిణీ చేసిన గద్దె విజయ్‌నేత
- టిడిపితోనే బడుగుల సంక్షేమం : విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు ఏర్పాటు అయిన తెలుగుదేశం పార్టీతోనే బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి జరుగుతుందని, ప్రజా సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో టి. టిడిపి తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలుగుదేశం పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అడ్‌హాక్ కమిటి సభ్యులు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీకి కొంత మంది నాయకులు దూరమైనా కూడా కార్యకర్తల్లో పట్టు సడలలేదని, ప్రజల్లో ఆదరణ తగ్గలేదని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీలో కాలనీల వాసులకు మిఠాయిలు, మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గద్దె విజయ్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నిలపడానికి, సామాన్యుడి చేతికి పాలనాధికారం ఇవ్వడానికి, నిరుపేదలు ఆనందంగా జీవించే హక్కును కలిగించడానికి 1982 మార్చి 29న అన్న ఎన్టీయార్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. 43 ఏళ్లుగా నాలుగు దశాబ్దాల భారత దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీ నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని గద్దె విజయ్‌నేత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేటినేని వెంకటేశ్వర్‌రావు, కశ్యప్, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం
## -వల్లారపు శ్రీనివాస్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీతాఫలమండి డివిజన్ తెదేపా అధ్యక్షుడు జి.వి. కృష్ణ నామాలగుండు కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెదేపా వ్యవస్థాపకులు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.ఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసారు. నందమూరి రామకృష్ణ పార్టీ పతకావిష్కరణ చేసి, కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, నాయకురాళ్లకు తినిపించారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. తెలుగుదేశం గడ్డను అభివృద్ధి వైపు నడిపేందుకు పుట్టిన పార్టీ తెలుగుదేశం అని, కార్యకర్తల పార్టీ అంటేనే తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే పరమావధిగా పనిచేస్తామని అన్నారు. తెదేపా కోసం అంకిత భావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తలు పుష్కలంగా ఉన్నారని వారి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

# సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి : ఎమ్మెల్యే

కొంపల్లి మేజర్ న్యూస్ : నా గెలుపులో కీలక పాత్ర పోషించి హ్యాట్రిక్ విజయాన్ని అందించిన దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులందరికీ నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో దళిత సంఘాల ఐక్యవేదిక -307 నూతన కార్యవర్గం సభ్యులు ముఖ్య సలహాదారులు కిషన్ రావు, గట్టు అశోక్, మజ్జల సత్యనారాయణల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దళిత సంఘాల ఐక్యవేదిక నూతన కార్యవర్గం సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. స్థానికంగా ఎలాంటి సమస్యలు నెలకొన్న తన దృాఎష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు మంగ రాంచందర్,



ప్రధాన కార్యదర్శి మేకల ఎల్లయ్య, కోశాధికారి జి.జే.రత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఎం.సాయిబాబా, గౌరవాధ్యక్షులు సిహెచ్.బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




రంజాన్ మాసం ఉపవాస దీక్ష చేపడుతున్న ముస్లింలకు మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మసీద్ ఏ సర్దారే రబియాలో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, తెలంగాణ ఉద్యమనేతలు రావుల అంజయ్య, సయ్యద్ ఖలీల్, ఇబ్రహీం, వెంకన్న, మసీద్ సదర్ రఫీక్, గఫూర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# పదవ తరగతి విద్యార్థులకు మజ్జీగ-పండ్ల రసంను పంపిణీ చేసిన లాలా సందీప్‌కుమార్




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ప్రముఖ సంఘ సేవకులు స్వర్గీయ లాలా హీరాలాల్ 35వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం నగరంలో పలు ప్రాంతాల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలవద్ద విద్యార్థులకు బి.జె.పి.ఓ.బి.సి. సెల్ రాష్ట్ర కార్యదర్శి,హీరాలాల్ కుమారుడు లాలా సందీప్‌కుమార్ మజ్జీగ,పండ్ల రసంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాలా సందీప్‌కుమార్ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకు ఏండలు మండిపోతుండడంతో,పదవ తరగతి విద్యార్థులు పరీక్ష రాసిన తర్వాత వారికి మండు టెండలనుంచి తగిన ఉపశమనం కల్గించేందుకు తన తండ్రిగారి పేరిట ఈ సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి ఏటా నిరుపేదలకు అన్నదానం,ఇతర సేవా కార్యక్రమాలనుకూడ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి, సంజయ్,గౌతమ్,సంజన,వర్షిత్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలి : హన్షీ పరంజీత్ సింగ్





అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలని వరల్డ్ కరాటే ఫౌండేషన్ రెఫరీ హన్షీ పరంజీత్ సింగ్ అన్నారు. అమీర్ పేటలోని గురు గోబింద్ సింగ్ జీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో రెండు రోజుల పాటు జరిగిన ఫస్ట్ తెలంగాణ స్టేట్ కుబోడో శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరంజీత్ సింగ్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో నేరాలు పెరిగిపోయాయని అన్నారు. నేరస్తుల నుంచి తమను తాను రక్షించుకునేందుకు కనీస యుద్ధ మెలకువలు ప్రతిఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు,మహిళలు యుద్ధ విద్యల్లో నైపుణ్యం సంపాదించాలని ఆకాంక్షించారు. రెండు రోజుల కరాటే శిక్షణను నిర్వహించి విద్యార్థిని,విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తున్నందుకు నిర్వాహకుడు షిహాన్ బాబురాజ్ ను ఆయన ప్రశంసించారు. అనంతరం బాబురాజ్ మాట్లాడుతూ కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలను అభ్యసించడం ద్వారా దేహధారుడ్యంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. తమను తాము రక్షించుకోవడమే కాకుండా ఇతరులను రక్షించే సామర్థ్యం లభిస్తుందని వివరించారు. ప్రసంగం అనంతరం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు డీఎల్ నారాయణ,మురళిధర్,సువర్ణ రాజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

## దంపతులు అరెస్ట్ భారీగా నగదు, అకౌంట్లు సీజ్



మియాపూర్,మేజర్ న్యూస్ : ఐపీఎల్ ( ఇండియన్ ప్రీమియర్ లీగ్ )జరుగుతున్న నేపథ్యంలో నగరంలో జోరుగా బెట్టింగ్ లు సాగుతున్నాయి. హైదరాబాద్ లోని హఫీజ్పేట్లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. మాడిశెట్టి అజయ్, అతని భార్య సంధ్య కలిసి మూడు క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ద్వారా భారీ స్థాయిలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించబడింది. పోలీసులు వీరి అకౌంట్లను పరిశీలించగా, ఏకంగా 40 లక్షల రూపాయల విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. పోలీసులు బెట్టింగ్ ముఠాను పట్టుకునే క్రమంలో నిందితుల నుంచి రూ. 55,000 నగదు, బ్యాంక్ ఖాతాల్లో రూ. 22 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.. అంతేకాకుండా.. మొత్తం 7 అకౌంట్లను గుర్తించారు. అజయ్ గతంలోనే నాలుగు సార్లు క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో పట్టుబడ్డాడు. అయినప్పటికీ, మరోసారి బెట్టింగ్ నిర్వహిస్తూ పోలీసులకు దొరికిపోయాడు. పోలీసులు ఈ బెట్టింగ్ ముఠాతో సంబంధమున్న ముగ్గురు ఫంటర్లను అదుపులోకి తీసుకుని, వారిని మియాపూర్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో హైదరాబాద్లో ఆన్లైన్ బెట్టింగ్ మాఫియా భారీగా విస్తరించిందని స్పష్టమవుతోంది. అధికారులు అలాంటి అక్రమ కార్యకలాపాలపై మరింత నిఘా ఉంచాలని కోరుతున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సి.ఆర్.స్వరూపరాణి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను చైతన్యులుగా తీర్చిదిద్దడంలో,తెలుగు భాష గొప్పతనం గురించి,తెలుగు జాతి ఔన్నత్వంను దేశ,విదేశాలకు చాటిచెప్పిన ఘనత కేవలం మహానటుడు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఏన్టీఆర్ఆని,ఆ సమయంలో టి.డి.పి. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి,అట్టడుగు వర్గాలను,మహిళలనుకూడ రాజకీయాల్లో తగిన చైతన్యం తీసుకువచ్చిన ఘనతకూడ ఏన్టీఆర్కే దక్కుతుందని టి.డి.పి. గ్రేటర్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి అన్నారు. శనివారం విజయనగర్కాలనీలోని ఆమె కార్యాలయంలో టి.డి.పి.పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాజీ ముఖ్యమంత్రి ఏన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సి.ఆర్.స్వరూపారాణి మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఢిల్లీలో తాకట్టు పెట్టాయని,తెలుగు జాతి పౌరుషం,ఔన్నత్యాన్ని కాపాడేందుకే టి.డి.పి.పార్టీని స్థాపించి, 1983లో జరిగిన సాధారణ ఏన్నికల్లో అఖండ మెజారిటీని ఏన్టీఆర్ సాధించి,రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారని ఆయన గుర్తు చేశారు. తెలుగింటి ఆడ పడుచుల ఆత్మబంధువుగా నిలబడి,వారికి ఆస్తి హక్కులో సమాన హక్కును కల్పించిన ఘనత,రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాలు ఆనాటి ఏన్టీఆర్ పరిపాలనకు ప్రతీకగా నిలిచాయన్నారు. అనంతరం అందరికి స్వరూపరాణి మిఠాయి పంచారు.

## నేడు శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ విశ్వావసునామ సంవత్సర పంచాంగ శ్రవణం





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో ఉగాది పర్వదిన సందర్భంగా నేడు ప్రత్యేక అభిషేకము, అలంకరణ అనంతరం అర్చనలు నిర్వహించబడును. సా. 6.30 ని.లకు ఆలయ వేద పండితులు మరియు అర్చకులచే శ్రీ విశ్వావసునామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమము నిర్వహించబడును. తెలుగు నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానమునకు విచ్చేసే అవకాశమున్నందున ఆలయ ఈవో ఎండ్ లావణ్య పర్యవేక్షణలో దర్శనముల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూ లన్లు ఏర్పాటు చేయడం జరిగినది. ఎండల నుండి ఉపశమనం నిమిత్తము చలువ పందిర్లు వేసి త్రాగు నీరు అందుబాటులో ఉంచారు. సేవ ప్రసాదము టిక్కెట్లు, ప్రసాదములు అందచేయుటకు అదనవు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అభిషేకములు, అర్చనలు, వాహన పూజల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూజలు నిర్వహించుటకు అర్చకులకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి అదనవు సెక్యూరిటీతో పాటుగా వాలంటీర్ల సేవలను వినియోగించుకోవడం జరుగుతున్నది.

## విజయలక్ష్మి తులసీదాస్ మెహతా ఫౌండేషన్ సేవలు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అభయ్ ఇస్పాత్ గ్రూప్ లో భాగమైన విజయలక్ష్మి తులసీదాస్ మెహతా ఫౌండేషన్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి () కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ మౌళిక సదుపాయాలను అభివృాఎద్ధి చేసింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి జిల్లాలోని చిల్లకూరు పోలీస్ స్టేషన్ వునరుద్ధరణకు తన ఉదారమైన సహాయాన్ని అందించింది. సమాజ భద్రత మరియు సామరస్యాన్ని కాపాడడంలో చట్టం అమలు చేయడం లో పోలీస్ వ్యవస్థ దే కీలక భాధ్యత ఉందని అందుకోసం తిరుపతి లోని చిల్లకూరు పోలీస్ స్టేషన్ ను ఎంచుకుంది విజయ లక్ష్మి తులసీదాస్ మెహతా ఫౌండేషన్.
అందుకోసం పోలీస్ స్టేషన్ కు అవసరమైన రూఫింగ్ మెటీరియల్లను విరాళంగా ఇచ్చింది. ఈ ప్రాంతంలో ప్రజల భద్రతకు మూలస్తంభంగా ఉన్న చిల్లకూరు పోలీస్ స్టేషన్ కు కావాల్సిన భవన సదుపాయాలతో నవీకరణలను చేపట్టింది. పోలీస్ స్టేషన్ పైకప్పు నిర్మాణం బాగా పాడైపోవడం తో ఆ భవనంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కి ఎంతో అసౌకర్యం ఉండ డంతో వారి, శ్రేయస్సు కోసం ఈ సహాయాన్ని చేయడానికి ముందుకు రావడం అభినందనీయమ్! ఈ కార్యక్రమం ద్వారా పారిశ్రామిక మరియు సమాజ-వునశ్చరణ ప్రయత్నాల ద్వారా దేశాన్ని బలపరచాలనే అభయ్ ఇస్పాత్ గ్రూప్ యొక్క విస్తృాఎత తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. అభయ్ ఇస్పాత్ గ్రూప్ ఆధ్వర్యంలోని విజయలక్ష్మి తులసీదాస్ మెహతా ఫౌండేషన్ యొక్క ఈ కార్యక్రమం, కార్పొరేట్ భాగస్వామ్యం సమాజంలో సానుకూల మార్పును తీసుకురాగలదని , ఇటువంటి కార్యమాల ద్వారా సమాజానికి తిరిగి ఇవ్వడం ఒక బాధ్యత మరియు ఒక విశేషం అని నిరూపిస్తోంది.

## శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలకు రాగం నాగేందర్ యాదవ్ ఉగాది శుభాకాంక్షలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి ప్రజలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు మన సంస్కృాఎతి, సంప్రదాయ పండగ ఉగాది సందర్భంగా శుభాకాంక్షలు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలి. తెలుగు లోగిళ్లు కొత్త శోభ సంతరించుకోవాలి. కొత్త ఆశయాలు నెరవేరి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నవ్యోత్సాహంతో ఉగాది జరుపుకోవాలి అని రాగం నాగేందర్ యాదవ్ ఆకాంక్షించారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా రెడ్డిశెట్టి సోనాలిగుప్త జన్మదిన వేడుకలు





జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్ గుప్త కూతురు రెడ్డిశెట్టి సోనాలిగుప్త జన్మదిన వేడుకలు బాలాజీనగ ర్లోని ఆదర్శ హోల్డేజ్ హోంలో ఘనంగా నిర్వహించారు. వృద్దుల మధ్య మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్తో కలిసి ఆమె కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పుట్టినరోజు సందర్బంగా వృద్దులందరికి సోనాలిగుప్త స్వయంగా భోజనం వడ్డించారు. వృద్ధాశ్రమంలో వృద్దల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాల సంతోషంగా ఉందని సోనాలిగుప్త తెలిపారు. అంతకుముందు రెడ్డిశెట్టి మహేష్గుప్త కూతురుపై వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కొట శ్రీనాధ్, నహీం, సింగన్న బాలరాజ్పటేల్, పూజారి రాజు, గట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వంజరీ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా : ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా :మేజర్ న్యూస్ : వంజరి సంఘం అభివృాఎద్ధికి అన్ని విధాలుగా కృాఎషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మర్యాదపూర్ కలిసి సంఘం సమస్యలపై చర్చించారు. అనంతరం సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర కార్యవర్గం ఉప్పల్ బాగాయత్ లోవంజరి కుల ఆత్మగౌరవ భవనం నిర్మానానికి నిధులు కేటాయించాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ ప్రధాన కార్యదర్శి వెంకటేశం, కోశాధికారి అమరేందర్ సలహాదారులు ముత్తయ్య, సురేందర్ ఆంజనేయులు ప్రచార కార్యదర్శి ప్రవీణ్ నాయకులు జై నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కూలడానికి సిద్ధంగా ఉన్న భవనంపై అరవై అడుగుల సెల్ టవర్

## గ్రీన్ కాలనీలలో రేడియేషన్ మంట

కాప్రా: మేజర్ న్యూస్ : కాసులకు కక్కుర్తి పడి పచ్చని కుటుంబాల మధ్య ఇప్పుడో అప్పుడో కూలిపోయే ఇంటిపై రేడియేషన్ మంట రగిలిస్తున్నారు. దాదాపు ముప్పై ఐదు సంవత్సరాల కిందట కట్టిన కట్టడంపై టన్నుల కొద్దీ బరువు ఉంది. ఎప్పుడు కూలుతుందో అని పలుమార్లు జీహెచ్ యంసి కాప్రా కార్యాలయానికి ఫిర్యాదు చేసిన కనికరం లేదు. సైనిక్ పురి సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ లో సెల్ టవర్ ఏర్పాటు చేసి పదిహేను సంవత్సరాలు అవుతుంది. దానికి సరి అయిన అనుమతులు లేవు. అప్పటి ట్రాయ్ నిబంధనల ప్రకారం సెల్ టవర్ ఏర్పాటు చేసేందుకు చుట్టుపక్కల నివాసం ఉన్న నిర్వాసితుల దగ్గర అనుమతి తప్పనిసరి. కానీ ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా అక్రమంగా సెల్ టవర్ ఏర్పాటు చేశారు .కేవలం ఒక సర్వీస్ ప్రొవైడర్ కోసం పర్మిషన్ తీసుకుని ఇప్పుడు మల్టివుల్ సర్వీస్ ప్రొవైడర్ గా అప్ గ్రేడ్ చేయడం తో సెల్ టవర్ రేడియేషన్ వలన చుట్టుపక్కల నివసించే వారికి



తరచూ మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడు తున్నారు. న్యూరోలాజికల్, మెదడు, డిమెన్షియా, సైకిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఎన్ని సార్లు కాలనీ సంక్షేమ సంఘానికి, జి హెచ్ ఎం సి కి విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు. పురాతన భవనాలపై టన్నుల కొద్దీ బరువున్న సెల్ టవర్లు తీసివేయడం అందరికి శ్రేయస్కరం. ఎప్పుడు కూలుతాయో తెలియని భవనాల పై ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు సంఘ సేవకులు అధికారులను నిలదీస్తున్నారు. మరోపక్క నిషేధిత ప్రాంతంలో సెల్ టవర్ నిర్మించిన వ్యక్తుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీ నాగేశ్వర రావు, అధ్యక్షుడు డాక్టర్ ఎం. సురేష్ బాబు, కాలనీ వాసులు మనోహర రావు, డా ఆశాదేవి, నిషా రాథోడ్, డా. అఖిల మిత్ర, స్వా ఎజన, డా సంఘ మిత్ర తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే కాన్పులో నలుగురు శిశువులకు జన్మనిచ్చిన తల్లి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హస్థినాపు రంకు చెందిన అమృత (24) అనే గర్భిణి గత నెల 22వ తేదిన ఏడున్నర నెలలకే పురిటి నొప్పులతో నిలోఫర్ ఆసుపత్రిలో చేరింది. గర్భిణికి నొప్పులు అధికం కావడంతో, నిలోఫర్ ఆసుపత్రి డాక్టర్ల బృందం ప్రత్యేకంగా ఆపరేషన్‌ను నిర్వహి ంచగా, ఆ గర్భిణి ఏకంగా నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. ఒకే కాన్పులో నలుగురికి జన్మ నివ్వడం నిలోఫర్ ఆసుపత్రిలో సరికొత్త రికార్డును సృష్టించింది. పుట్టిన శిశువుల్లో ఇద్దరు మగ శిశువులుకాగా,మరో ఇద్దరు ఆడ శిశువులుఅని,వారి బరువు 1.6 కిలోలు,1.5 కిలోలు,1.4 కిలోలు,1.2 కిలోల బరువుతో పుట్టార ని,ఈ శిశువులంతా నెలలు నిండకుం డానే పుట్టినట్లు ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా.ఎన్. రవికుమార్



తెలిపారు. ఒకేసారి నలుగురికి జన్మనివ్వ డంవల్ల శ్వాస సంబంధిత సమస్యలవల్ల వెంటిలేటర్‌లో ఉంచడం జరిగిందని, ఎన్.హెచ్. ఓ.డి. డిపార్టుమెంట్ ఆఫ్ నియో నోటాలజీ ప్రొ. డా. ఎల్. స్వప్న పర్యవేక్షణలో గర్భిణి ఆసుపత్రిలో చేరిందని,,పది రోజు లపాటు శిశువులను వెంటిలే టర్‌పైన తగిన చికిత్స చేయడం జరిగిందన్నారు. ప్రారంభంలో నలుగురికి తల్లిపాలు ఇవ్వడం కాస్త ఇబ్బంది కలిగిందని,దీనివల్ల హ్యూమన్ మిల్క్ బ్యాంక్‌నుంచి పాలు ఇవ్వడం జరిగిందని సూపరింటెండెంట్ డా. రవికు మార్ తెలిపారు. నిలోఫర్ వైద్యుల పర్యవేక్ష ణలో పిల్లు ఇన్ఫెక్షన్,జాండీస్,కంటి సమస్యల నుంచి బయటపడ్డా యని,ఒకరికి కంటి సర్జరీకూడా చేయడం జరిగిందని,35 రోజుల ట్రిట్‌మెంట్ తర్వాత శనివారం ఈనలుగురు శిశువులను సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్ ప్రత్యేకంగా నియో నేటాలజీ డిపార్టుమెంట్ డాక్టర్లను, శిశువుల తల్లిని ప్రత్యేకంగా అభినందించారు.

# అంబేద్కర్ వర్సిటీలో ఇఫ్తార్ విందు






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా, డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ముస్లిం మైనారిటీ సోదరులు,ఉద్యోగులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి అధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.యల్. విజయ కృాఎష్ణా రెడ్డి, డైరెక్టర్ అకాడమిక్, ప్రొ.జి.పుష్పా చక్రపాణి; ప్రొ.జి. దయాకర్; ప్రొ.బోజు శ్రీనివాస్, ప్రొ.పి. వెంకట రమణ, ప్రొ.ఎన్. రజని, ప్రొ.కె. శ్రీదేవి, ప్రొ.ప్రమీలా కేతావత్, , డా.ధర్మ నాయక్, ముస్లిం మైనారిటీ సోదరులు ఎండి. హబీబుద్దిన్ హబీబుద్దీన్, షబ్బీర్, జానీ, ఎండి షబ్బీర్, ఖాజా మఖ్దూం మొహియుద్దీన్, డీన్లు, పలు విభాగాల డిరెక్టర్లు, డీన్లు, బోధన, బోధనేతర సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కాప్రా :మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను శనివారం కాప్రా సర్కిల్ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని పలు డివిజన్ లో తెలుగుదేశం పార్టీ జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కార్యకర్తలు సైనికునిలా పని చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీజీ కె మూర్తి, నీరు కొండ సతీష్ బాబు, యెండూరి వెంకటేశ్వరరావు గుప్తా, సాంబమూర్తి గౌడ్, రాములు యాదవ్, కోళ్ల వెంకటేష్, గడ్డం ప్రసాద్, రామ్మోహన్ రావు, సాయి నాగార్జున, శివానంద్ పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు

# సమానత్వాన్ని చాటుతున్న ఇఫ్తార్ విందులు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు సమాజంలో సమానత్వానికి సంకేతాలుగా నిలుస్తున్నాయని పలువురు ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం హిమాయత్ నగర్ డివిజన్లోని కింగ్ కోఠి పరదా గేటు లో మైనారిటీ నాయకులు ముజహీద్ అలంఖాన్, సమీర్ కుర్భీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డిలు పాల్గొని ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ మాసం హిందూ, ముస్లిం ల ఐక్యతను చాటుతుందన్నారు. ఈ విందులో అందరినీ భాగస్వామ్యం చేసిన మైనారిటీ సోదరులు అభినందనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈవై నాయకులు మోతారోహిత్,అనీష్ గంగపుత్ర, హరిదర్, సర్పరాజ్, వసీం తదితరులు పాల్గొన్నారు

# పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

## రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రజలు ఉగాది, రంజాన్ పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. శనివారం పండుగల సందర్భంగా చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన రాచకొండ జోనల్ డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎన్నో సున్నితమైన ప్రదేశాలు ఉన్నాయని పండుగలు సమయంలో ఎటువంటి శాంతి వ్యక్తులు గల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఇప్పటికే అవసరమైన మేరకు రిజర్వు పోలీసులను కూడా పోలీస్ స్టేషన్ విధులకు కేటాయించడం జరిగిందనీ, కాబట్టి వారిని సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. అధికారులు తమ పరిధిలో శాంతి మతసామంస్యానికి కృషి చేస్తున్న మతపెద్దలు మరియు శాంతి కమిటీ సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, వారి సహకారంతో వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా తమ పండుగలు జరుపుకోవాలని, తమ చర్యల ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. అన్ని ప్రముఖ మసీదుల ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని, అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృాఎందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. కల్లోలాలు రెచ్చగొట్టే పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు ఏర్పాట్లు చేసే సందర్భంలో తగిన సమర్ధవంతమైన అధికారులకు విధులు అప్పగించాలని, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. మహిళలు పాల్గొనే సామూహిక ప్రార్థనల చోట్ల ఎవరూ అసభ్యకరంగా ప్రవర్తించకుండా, వారు ఎటువంటి వేధింపులకు గురికాకుండా షి టీమ్స్ బృాఎందాలు ఎల్లవేళలా విధుల్లో ఉండాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మత సామరస్యం కాపాడడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు సృాష్టించే సోషల్ మీడియా పోస్టులు పెట్టే వ్యక్తుల మీద తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి నరసింహా రెడ్డి, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఏసిపి సిసిఆర్బి రమేష్, పలువురు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బల్మూరి వెంకట్ బలుపుతో మాట్లాడుతున్నారు

## యు పి టి, బీసీ సంఘం నాయకులు బొల్లా శివశంకర్

హైదరాబాద్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అధికారం మదంతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని యూ పి టి బి సి, సంఘం నాయకులు బొల్లా శివశంకర్ అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బల్మూరు వెంకట్ పిచ్చోడు చేతికి రాయి ఇచ్చినట్లుగా ఎమ్మెల్సీ రావడంతో పిచ్చి కుక్కలా బల్మూరి వెంకట్ చిల్లరగా మాట్లాడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుక్క బిస్కెట్లకు ఆశపడి ఎమ్మెల్సీ కవితపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. బల్మూరి వెంకట్ కు ఎమ్మెల్సీ కవిత గురించి మాట్లాడే స్థాయి ఉందా.. బచ్చాగాడు బిచ్చగానిగా ఉండాలి.. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఏం లేదని రాజకీయ కక్షతో కేసులు పెట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెబుతుంటే.. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కవితపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఏం జరిగిందో రాహుల్ గాంధీని అడిగి కాంగ్రెస్ నేతలు తెలుసుకుంటే బెటర్. ఏదో రేవంత్ రెడ్డి మెప్పు కోసం అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. లిక్కర్ కేసు నుంచి కవితమ్మ ముత్యంలా బయటికి వస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతగాక ప్రజల దృష్టి మరల్చడానికే కవితపై బల్మూరి వెంకట్ పిచ్చి కూతలు కూస్తున్నాడు. రైతు రుణమాఫీ ఎంతమందికి అయిందో గ్రామాలకు వెళ్లి అడిగితే తెలుస్తుంది. అసెంబ్లీలో మిత్రపక్షమైన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుయే రుణమాఫీ సగం మందికి కూడా కాలేదని చెప్పాడు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అసెంబ్లీలో తమ నియోజకవర్గంలో రుణమాఫీ కాలేదని చెబుతున్నారు. బల్మూరి వెంకట్



ముందు వీటి గురించి మాట్లాడితే మంచిది. కవిత గురించి మరోసారి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికార,సిబ్బందిలకు ఘనంగా వీడ్కోలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి,పదవి విరమణ పొందిన పోలీసులకు,శనివారం నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ ఆదేశాలమేరకు సిటీ పోలీస కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,హై దరాబాద్ ఆధ్వర్యంలో నగర పోలీస్ కమీషరేట్ కార్యాలయంలో ఘనంగా పదవి విరమణ కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర జాయింట్ పోలీస్ కమీషనర్,సొసైటీ అధ్య క్షురాలు జె.పరిమళ హేనా నూతన్ పాల్గొని, పదవి విరమణ పొందిన వారిలో ఓ అదనపు డి.సి.పి., నలుగురు ఎస్.ఐ.లు,10 మంది ఏ.ఎస్.ఐ .లు/ఏ.ఆర్.ఎస్.ఐ.లు, ఒకరు ఎల్జిఈ.లు కలిపి మొత్తం 16 మంది పదవీ విరమణ పొందినట్లు సొసైటీ అధ్యక్షురాలు పరిమళ హేనా నూతన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా పదవీ విరమణ పొందిన వారిని శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి,నగర పోలీస్ ఆఫీసర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు నల్లా శంకర్రెడ్డి, ఉపాధ్యక్షులు మహ్మద్ ఆసిఫ్ఖాన్, జాయింట్ సెక్రెటరి సి. నవీన్కుమార్,కోశాధికారి జి.ఎం.ఎస్ .విక్టర్,డై రెక్టర్లు రత్నకుమారి,ఎం.కేశవ్,డి. లక్ష్మణ్కు మార్,పి. వినీత్, బి. అప్పల సూరి, సభ్యులు కె. జనార్ధన్రెడ్డి,కె. శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హైదరాబాద్, మేజర్న్యూస్: ఇబ్రహీంపట్నంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతు..నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్టేట్, నేషనల్ లెవల్ అథ్లెటిక్స్ హ్యాండ్బాల్, సాఫ్ట్బాల్ టీం విద్యార్థులు వ్యాయమ ఉపాధ్యాయులు జోగు రాకేష్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తమ జీవితాలకి వెలుగులు నింపటానికి వ్యాయమ ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేశారని విద్యార్థులు పేర్కొన్నారు. అలాగే వారి గురువుకు మరో సారి తెలుగు నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలుపుతూ వారికి దేవుడు ఆయుష్షు, ఆరోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిత్, రామ్, చిన్న, విజయ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం





కాప్రా :మేజర్ న్యూస్ : యాంటీ డ్రగ్ సోల్జర్స్ ,మరియు తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ విభాగం సహకారంతో శనివారం మౌలాలి హౌసింగ్ బోర్డ్ లోని వసుంధర డిగ్రీ కాలేజీలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యల తోపాటు మానసిక ప్రభావాలపై అవగాహన కల్పించారు.చట్టపరమైన పరిణామాలు మరియు నివారణ చర్యల గురించి వివరించారు. యువత మత్తు పదార్థాల వలయంలో చిక్కుకోకుండ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని,తమ సందేహాలను నివృాఎత్తి చేసుకున్నారు.మత్తు పదార్థాలకు బానిసైన వారిని సమాజం నుంచి ఒంటరితనం చెందకుండా, వారికి మానసిక ఆదరణ అందించి, పునరావాసం కల్పించాల్సిన ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్స్ సోల్జర్స్, సభ్యులు మోహన్ పాటిల్, సీహెచ్ ముక్కంటి, శ్రీశైలం మరాఠి, కాలేజీ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జి.ఓ.ఎం.ఎస్.నెం.129వల్ల వి.ఆర్.ఓ.లకు తీవ్ర నష్టం–గోల్కొండ సతీష్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం శనివారం జారీ చేసిన జి.ఓ. నెం.129 వల్ల రద్దయిన వి.ఆర్.ఓ.ల భవిష్యత్తును త్రిశంకు స్వర్గంలో నెట్టివేసేవిధంగా ఉందని, ఇది స్పష్టతలేని జి.వో.అని టివిఆర్ఓ జేఏసి చైర్మన్ గోల్కొండ సతీష్ విమర్శించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.వో.మీద తన ఆందోళనను వ్యక్తంచేశారు. గత ఏన్నో ఏళ్లుగా రెవెన్యూ శాఖలో ప్రజలకు సేవలు అందించి,ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న వి.ఆర్.ఓ.ల భవిష్యత్తును తుంగలో తొక్కేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత సర్వీసును పరిగణలోకి తీసుకోకుండా ,జి.వో.లో తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి,తలెత్తి తిరగకుండా అవమానిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తగిన చొరవ తీసుకుని జీ.వో.లో ఉన్నటువంటి తప్పిదాలను సరిదిద్ది,రద్దయిన వి.ఆర్.ఓ.లను పూర్తిస్థాయి సర్వీసులు కామన్ సీనియారిటీతో నియమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఒకవేళ ప్రభుత్వం జి.వో.ని సరవణ చేయకుండా అనాలోచిత విధానంతో అవగాహన లేని అధికారుల మాటలు నమ్మి ఇంకా వి.ఆర్.ఓ.లను నష్ట పరిచాలనిచూస్తే,వి.ఆర్.ఓ.లందరు ఉధ్యమబాటపడతారని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జే.ఏ.సి. ప్రతినిధులు హరాలే సుధాకర్రావు, పల్లెపాటు నరేష్,కాందారి బిక్షపతి,ఎస్.కె. మౌలానా ,సర్వేశ్వర్,చింతల మురళి,ప్రతిభ, వెంకట్రెడ్డిలు పాల్గొన్నారు.